
www.ninadam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 11 - 1 - 2025 | సంపుటి : 21 | సంచిక : 116 | పేజీలు : 12 + 12 | వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## మరుభూమిలా లాస్ఏంజిల్స్

### కాలి బూడిదైన పదివేల ఆవాసాలు

### 5 చోట్ల కార్చిచ్చు.. ఆరుగురు మృతి.. 27 వేల ఎకరాల్లో మంటలు

- సందెట్లో సడేమియాలా లూటర్లు 20మంది అరెస్ట్
- అగ్నికి ఆహుతైన అతిపెద్ద బన్నీ మ్యూజియం

వాషింగ్టన్ (నినాదం)

ఒకప్పుడు సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. అక్కడ ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ఎవరైనా వదిలేసిన ఆస్తుల జోలికివస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయంలో ప్రజలను దోచుకునేవారు సిగ్గుపడాలని కౌంటీ సూపర్‌వైజర్ కాథరిన్ బెర్గర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అందుకే షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన బన్నీ మ్యూజియం ఈ కార్చిచ్చులో పూర్తిగా దగ్ధమైంది. ఇక్కడే అతిపెద్ద బన్నీ కలెక్షన్ ఉన్నట్లు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గతంలో స్థానం సంపాదించింది. దాదాపు 46,000 కుందేళ్ల రూపంలో ఉన్న వస్తువులు మంటల్లో కాలిపోయాయి.



మీరట్ జిల్లాలో

## దారుణం

### ఒకే కుటుంబానికి చెందిన ఐదురుగురి హత్య

Five Family Members Killed

మీరట్, (నినాదం)

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో దారుణం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు హత్యకు గురయ్యారు. భర్త, భార్య, ముగ్గురు కుమార్తెలు దారుణంగా హత్యకు గురైనట్లు పోలీసులు వెల్లడించారు. లిసారి గేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని సోహెల్ గార్డెన్‌లో ఈ విషాద ఘటన జరిగింది.

ఇంట్లోనే అయిదుగురి మృతదేహాలను వెలికితీశారు. భర్త మొయిన్, భార్య అస్మా.. మృతదేహాలు ఇంటి ఫ్లోర్‌పై ఉన్నాయి. ఇక ముగ్గురు కుమార్తెల మృతదేహాలు.. ఓ బెడ్‌లో దాచిపెట్టినట్లు గుర్తించారు. పిల్లల శవాలను మంచంలో దాచి పెట్టి.. వారి ఆచూకీ తెలియకుండా చేసే ప్రయత్నం జరిగినట్లు తెలుస్తోంది. మర్డర్ గురించి తెలుసుకున్న పోలీసులు.. ఫోరెన్సిక్ బృందాలు ఆ ఇంటికి చేరుకున్నారు. ఇంటిని కార్డెన్ చేసి, సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. క్రైం సీన్‌ను చాలా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఒకేసారి అయిదుగురు కుటుంబ సభ్యుల్ని చంపడం వెనుక ఉన్న మిస్టరీని చేధించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనతో స్థానిక ప్రజలు షాక్‌లోకి వెళ్లారు. చాలా శాంతియుతంగా ఉండే ప్రాంతంలో ఇలాంటి హేయమైన ఘటన ఎలా జరిగిందని భావిస్తున్నారు. మేస్త్రీగా పనిచేస్తున్న మొయిన్ కుటుంబాన్ని ఎవరు టార్గెట్ చేసి ఉంటారని ఆరా తీస్తున్నారు. మర్డర్‌కు చెందిన ఎటువంటి సమాచారం ఉన్నా తమతో పంచుకోవాలని పోలీసులు కోరారు.

ఎంతసేపని

## చూడగలరు?

సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దీపికా స్పందన

పలువురి నుంచి తీవ్ర విమర్శలు





- న్యూఢిల్లీ (నినాదం)

*ఉద్యోగులు వారానికి 90గంటల పాటు పనిచేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏంచేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు?'* అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై బాలీవుడ్ స్టార్ నటి దీపిక పదుకొణె సైతం ఘాటుగా స్పందించారు. సుబ్రహ్మణ్యన్ స్టేట్‌మెంట్‌ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇంత ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇలాంటి ప్రకటనలు చేయడం షాకింగ్‌గా ఉంది' అంటూ వ్యాఖ్యానించారు. ఈపోస్ట్‌కు అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించింది. తద్వారా మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని దీపిక అభిప్రాయం వ్యక్తం చేసింది.

2వ పేజిలో..

ఐదేళ్లలో చేయలేని పనులు..

## 6 నెల్లలో చేసి చూపాం

- కూటమి ప్రభుత్వం ..ప్రభుత్వ విజయం
- ఈ బలం వల్లనే 2 లక్షల 8 కోట్లు పెట్టుబడులు
- తిరుమల ఘటనతో సంక్రాంతి సంబరాలకు బ్రేక్
- గోకులాలను సంరక్షించుకోవాల్సి ఉంది
- డెయిరీలను దెబ్బతీసిన జగన్
- పిఠాపురం పర్యటనలో డిప్యూటి సిఎం



న్యూఢిల్లీ, (నినాదం):

తనకు పని చేయడం తప్ప విజయం గురించి తెలియదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అటువంటి తనకు పిఠాపురం ప్రజలు ఘన విజయం ఇచ్చారని.. తన గాయాలకి పిఠాపురం ప్రజలు మందు వేశారని కొనియాడారు. జన్మంతా పిఠాపురం ప్రజలకి రుణపడి ఉంటానని తెలిపారు. పిఠాపురం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మీ బలం వలన రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. నా గెలుపు ఆంధ్ర ఆత్మ గౌరవం. రాష్ట్రంలో మౌళిక సదుపాయాలు అభివృద్ధి కావాలి. తిరుమలలో జరిగిన ఘటన బాధ కలిగించింది. సంక్రాంతి కి పిఠాపురంలో ఊరంతా పందిరి వేద్దాం అనుకున్నాను.. కానీ తిరుమల ఘటనతో తగ్గించి చేస్తున్నాను. కుదిరితే దసరా బాగా చేసుకుందాం.' అని డిప్యూటీ సీఎం తెలిపారు.

2వ పేజిలో..

## క్షమాపణ చెప్పి తీరాల్సిందే.. పవన్‌కల్యాణ్

## దేశ నిర్మాణమే మా లక్ష్యం

### చైర్మన్ వ్యాఖ్యలపై ఎల్అండ్‌టీ వివరణ



న్యూఢిల్లీ, (నినాదం):

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

2

గత పాలనలో..

## అన్ని రంగాల్లో పతనావస్థ

### రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు

గుంటూరు, (నినాదం):

గత పాలకులు అన్ని రంగాలనూ పతనా వస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం.



- బ్రాండ్ ఎపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం
- నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు



ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందు కెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రం గానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి

2వ పేజిలో..

రియల్ ఎస్టేట్ రంగం

## అభివృద్ధికి కృషి

### రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

Real Estate



- రోడ్లను 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించాం
- ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం
- నిబంధనలను సులభతరం చేస్తూ ఉత్తర్వులు
- 500 చ.మీ. పైబడిన స్థలాలు, నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం

తిరుపతి ఘటన

## బాధించింది

### రాష్ట్ర ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

### క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి



- ఘటన జరిగినప్పుడు ఒక గేటు తెరవబోయి మరో గేటు తెరిచారు
- సీఎం చంద్రబాబు రూ. 2 లక్షల కోట్లు సాధించి అభివృద్ధి ఆరంభించారు
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం :
- ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

2వ పేజిలో..

25 లక్షల నగదు..

## కుటుంబంలో ఒకరికి జాబ్..

- తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం





సోదాలకు వెళ్లిన

## అధికారులకు షాక్

### నగదు, బంగారంతోపాటు మొసళ్లు గుర్తింపు


భోపాల్, (నినాదం):

మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే హరివంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే సోదాలకు వెళ్లిన ఐటీ అధికారులకు షాక్ తగిగిలింది. బంగారం, కోట్ల నగదు, బినామీ కార్లతో పాటు ఆ ఇంట్లో మూడు మొసళ్లను కూడా గుర్తించారు అధికారులు. మాజీ ఎమ్మెల్యే రాథోడ్‌తో పాటు మాజీ కౌన్సిలర్ రాజేశ్ కేశర్వాని నివాసాల్లో గత ఆదివారం నుంచి ఐటీశాఖ సోదాలు జరిగాయి. సుమారు 155 కోట్ల పన్ను ఎగవేసినట్లు తెలుస్తోంది.

మోదీతో బాబుతో సక్రమ సంబంధం..

## జగన్‌ది అక్రమ సంబంధం..

### వైఎస్ షర్మిల ఎద్దేవా



విశాఖపట్నం, (నినాదం):

ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబు సక్రమ సంబంధం జగన్‌ది అక్రమ సంబంధమని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల ఓట్లుతో గెలిచిన జగన్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారని నిలదీశారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమేనని పేర్కొన్నారు.

శోభాయమానంగా

## పుష్పాలకంకరణ

### స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

### స్వామిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల, (నినాదం):

తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలను తితిదే ప్రారంభించింది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయంతోపాటు తిరుమల అంతటా 14 టన్నుల పుష్పాలు,1.5 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో తోరణాలు, పుష్ప అలంకరణను తితిదే ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసింది. ఆలయ సమీపంలోని వైకుంఠంలో మహాలక్ష్మి, విష్ణు అవతారాలతో ఏర్పాటు చేసిన నమూనా భక్తులను ఆకట్టుకుంటోంది. పలు రకాల పుష్పాలు,పండ్లతో ఏర్పాటు చేసిన వైకుంఠం నమూనా భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. తిరుమలలో ఇలా ఏర్పాటు చేసిన పుష్పాలం కరణతో పాటు పూల మరిమళం భక్తులను ఆకట్టుకుంటోంది.



అధికారులను ఎందుకు


## కాపాడుతున్నారు

### మాజీ మంత్రి రోజా

Roja Fire

అమరావతి, (నినాదం:

తిరుపతిలో తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన కీలక అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా అన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారని శు క్రవారం ఎక్స్ వేదిక ద్వారా ప్రశ్నించారు.



2వ పేజిలో..

సంపాదకీయం

## గగ్గోలు పెడితే..అబద్ధాలు

# నిజాలు కావు !

తప్పు చేయలేదు.. కానీ వేలకోట్ల ఆస్తులు మాత్రం సమకూరాయి. భూములన్నీ హాంఫట్ అయ్యాయి. ధరణి పేరుతో పేదలను జలగల్లా పీల్చారు. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేశారు. సిరిసిల్లలో 2500 ఎకరాల ప్రభుత్వ భూమి అనుయాయులకు అప్పనంగా కట్టబెట్టారు. ఇదంతా యువరాజా వారు కెటిఆర్ అవినీతిపై పుంఖానుపుంఖాలుగా వస్తున్న ఆరోపణలు. చెల్లెలు కవితమ్మ కూడా అవినీతి చేయలేదు. కానీ లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుని జెయిల్‌కు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. చూస్తుండగానే కాళ్లకుచెప్పులు లేని వారు కోట్లకు పడగలెత్తారు. తెలంగాణలో వీరి కుటుంబం కోట్లకు పడగలెత్తింది. దీనికి సమాధానం లేదు. ఇప్పుడు ఫార్ములా–ఇ రేస్ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ పవర్‌ఫుల్ యాక్షన్ మూవీని తలపిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా–ఈ రేస్ కేసు రచ్చ రేపుతోంది. ఫార్ములా–ఈ రేస్ కేసులో పైసావంతు కూడా అవినీతి జరగేలదని కెటిఆర్ వాదిస్తున్నారు. 55 కోట్లు మాత్రం ఇచ్చేశానంటున్నాడు. ఓ మంత్రిగా, ఎవరి అనుమతి లేకుండా ఇంత పెద్దమొత్తంలో డబ్బులు ఎందుకు దాటవేశారన్నదానికి సమాధానం చెప్పడం లేదు. అవినీతి జరరగలేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని, వెయ్యి కేసులు పెట్టినా భయపడేది లేదన్న వాదనతో కెటిఆర్ అబద్ధాన్ని నిజం చేయాలని చూస్తున్నారు. ఇక్కడ అనుమతులు లేకుండా మంత్రిగా ఇంత డబ్బును విదేశాలకు ఎలా తరలించారన్న దానిపైనే కేసు పెట్టారు. కానీ దీనికి కెటిఆర్ ఇప్పటికీ సూటిగా సమాధానం చెప్పడం లేదు. సుప్రీంకోర్టు దాకా వెళ్లి క్వాష్ పిటిషన్లు మాత్రం వేస్తున్నారు. అబద్ధాలు ఆడేవారికి అరుపులు ఎక్కువ అన్నట్లుగా ఉచ్చనీచాలు మరచి ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం అవినీతి అబద్ధమా..ధరణి అక్రమాలు అబద్ధమా...సిరిసిల్ల భూముల పందేరం అబద్ధమా...ఫార్ములా కేసులో 55 కోట్లు దాటించింది అబద్ధమా.. అన్నది మాత్రం చెప్పడం లేదు. నోరుంది కదాని, రాయడానికి, వినడానికి కొందరు ఉన్నారు కదాని పదేళ్ల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు నానాయాగీ చేస్తున్నారు. ఎసిబి విచారణను తప్పుపడుతున్నారు.ఇక్కడ గమనించాల్సిందేమంటే..అరెస్టును నిలుపుదల చేయాలన్న కేటీఆర్ అప్పీల్ కూడా తిరస్కరణకు గురైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసుల్లో తెలిపారు. నాపై అక్రమ కేసు పెట్టారని, ఇది రాజకీయ ప్రేరేపిత లొట్టపీసు కేసు అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కేసులో అసలు పసలేదని భావిస్తే...హైకోర్టు క్వాష్ పిటిషన్ ఎందుకు కొట్టేసినట్లు..కెటిఆర్ సమాధానం చెప్పాలి. ఎసిబి విచారణ చేయవచ్చని కూడా చెప్పింది. అవినీతిపరులకు అంతా అవినీతే కనిపిస్తుందని ఆరోపించి నంత మాత్రాన కెటిఆర్ అవినీతి వ్యవహారం నుంచి తప్పించుకోలేరని గుర్తించాలి. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమకేసు పెట్టారని ఆరోపిస్తున్న కెటిఆర్...అదే అధికారం అడ్డం పెట్టుకుని పదేళ్ల పాటు విచ్చలవిడిగా చేసిన అక్రమాలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదు.నేనెలాంటి తప్పూ చేయలేదని, నాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది... సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తా... జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చర్చకు సిద్ధం...ఏసీబీ, ఈడీ విచారణకు కూడా హాజరవుతా ..అంటున్న కెటిఆర్ పదేపదే కోర్టు మెట్లు ఎక్కాలని ఎందుకు చూస్తున్నారో చెప్పాలి. ప్రపంచంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఫార్ములా ఈ–కార్ రేస్‌ను నిర్వహించామని, దాని నిర్వహణకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాలకు మంత్రి హోదాలో సంతకాలు చేశానని ఏసీబీ అధికారుల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చినట్టు సమాచారం. అయితే ఆర్థిక అనుమతులు లేకుండా ఎందుకు డబ్బును దాటించారన్న దానికి సూటిగా సమాధానం చెప్పడం లేదు. డొంకతిరుగుడు మాటలు మానేసి డబ్బులు ఎందుకు దాటించారో చెప్పాలి. కానీ దీనికి సమాధానం లేదు. ఈ ఫార్ములా ఆగిపోవడంతో హైదరాబాద్ బ్రాండ్ దెబ్బతిన్నదని గగ్గోలు పెడితే చెవిలో ఎవరూ పూలు పెట్టుకోలేదని గుర్తించాలి. ముఖ్యంగా క్యాబినెట్ ఆమోదం లేకుండా డబ్బులు ఎలా బదిలీ చేశారనే అంశం గురించి ప్రశ్నిస్తుంటే..ఇంతవరకు కెటిఆర్ లేదా ఆయన అనుచర గణం సమాధానం ఇవ్వండ లేదు. ఈ ఒక్క కేసే కాదు వంద కేసులు పెట్టినా పోరాటం ఆపబోమని, ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని అహంకార పూరిత ప్రకటనలు చేసినంత మాత్రాన అవినీతి కేసులు ఆగిపోవు. నేను ఎలాంటి తప్పూ చేయలేదు.. ఎవరికీ తలవంచేది లేదు అని ప్రజలు ఎంతోకాలం మభ్య పెట్టలేమని కెటిఆర్ గుర్తిస్తే మంచిది. ఫార్ములా ఈ రేస్‌లో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే ఏసీబీ విచారణ చేపట్టిందని వాదించడం ద్వారా కెటిఆర్ తన పార్టీ వాళ్లకు నమ్మకం కలిగించవచ్చు..కానీ ప్రజలకు, ఎసిబికి నమ్మకం కలిగించలేరు. ఏసీబీ కేసులో పసలేదనే విషయం కేసు పెట్టిన వారికి కూడా తెలుసంటూ ఇంకా బుకాయింపులు ఎందుకో కెటిఆర్ గారు చెప్పాలి. పస ఉందా లేదా అన్నది వారు విచారణలో తేలుస్తారు. అప్పటి వరకు కొంచెం ఓపిక పట్టాలి. అవినీతి కేసులు ఒక్కొక్కటి బుసకొడుతూ బయటకు వస్తుంటాయి. సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్‌తోపాటు, హెచ్ఎండీఏ కమిషనర్ దానకిశోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా కేటీఆర్‌ను ఎసిబి ప్రశ్నిస్తోంది. రేసు రద్దు వల్ల జరిగిన నష్టానికి ముఖ్యమంత్రి పైన కూడా కేసు నమోదు చేయాలనే వితండవాదన కూడా కెటిఆర్ తెరపైకి తెచ్చారు. రేసుల వల్ల ఇమేజ్ పెరిగితే గుర్రాలు, పత్తాల రేసులు కూడా పెట్టుకోవచ్చు. ఇక రేసులతో ఏమైనా చేయవచ్చనే మూర్ఖవాదన నుంచి కెటిఆర్ బయటపడితే మంచిది. అవినీతి ఎవరు చేసినా శిక్షార్హులే. అందుకు కెటిఆర్ కాదు..మరెవరూ అతీతం కాదని గుర్తించాలి.

# లొట్టపీసు కేసులో కెటిఆర్ అరెస్ట్ అయితే..?

**పార్టీని ముందుకు తీసుకెళ్లేదెవరో.. - పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ ఇదే**
**- పెద్దాయన ఫామ్‌హౌజ్ వీడి వస్తారా అన్నది అనుమానమే**



హైదరాబాద్, (నినాదం): బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి తమ సానుభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతే ‵స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని మున్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసుకుంటానని ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు. ప్రజాధనం దుర్వినియోగమవుతుంటే కాపాడలేకపోవడం వాస్తవమే అన్న నిజాన్ని ఈ లొట్టపీసు కేసులో ఏ2గా ఉన్న నాటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ గుర్తించి వుంటారు. ఎసిబి విచారణలో ఆయన తప్పకుండా నిజాలు చెప్పేవుంటారు. కేబినెట్ ఆమోదం లేకపోవడం, ఆర్థికశాఖ అనుమతి తీసుకోకపోవడం వంటివి కెటిఆర్ మంత్రిగా తెలుసుకోకుండా చేసిన పనులు. అయితే ఏమీ కాదులే ..అంత మనదే రాజ్యం అన్న ధీమాలో కెటిఆర్ ఉండివుంటారు. అంతేనా అంటే ఇక కాబోయే సిఎంను నేనే అని కూడా భావించి ఉంటారు. అందుకే ఈ బరితెగింపు నిర్ణయం తీసుకుని ఉంటారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో ఎక్కువగా డాక్యుమెంట్లు, ఇతర ఆధారాల అనుగుణంగానే విచారణ జరుగుతుంది. ఇలాంటి విషయలు ఏవైనా అరవింద్ కుమార్ ఎసిబికి అందించివుంటే.. కేటీఆర్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయినట్లేనని భావించాలి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినతర్వాత ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. అలాంటిది ఓ విదేశీ కంపెనీకు డబ్బు చెల్లింపులు చేయడం మరీ నేరం. ఇకపోతే ఫార్ములా– ఈ కార్ రేసింగ్ స్కాంలో ప్రాథమిక ఆధారాలున్నట్టు హైకోర్టు స్పష్టం చేయడం బీఆర్ఎస్‌ను వణికిస్తోంది. గత వారం రోజులుగా కేటీఆర్ ప్రదర్శిస్తున్న అసహనం ఆయన తప్పును బయటకు వెల్లడిస్తోంది. తనతోపాటు తన అడ్వకేట్లను అనుమతిస్తేనే విచారణకు హాజరవుతానని మొండికేయడం, విచారణకు రాకుండా వెనక్కి వెళ్లిపోవడం ద్వారా ఆయన తన దురుసుతనాన్ని ప్రదర్శించారు. ఈ కేసు మొదలయినప్పటి నుంచి గమనిస్తే...చట్టాలకు తాము అతీతులమనే అహంభావం ఆయన ప్రవర్తనలో కనిపిస్తున్నది. అంతేకాదు.. ఈ వ్యవహారంలో ఏసీబీ, ఈడీ కేసులు నమోదుచేసిన నాటి నుంచి కేటీఆర్ మీడియా ముందు దురుసుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ కేసు ను ఓ లొట్టపీసు కేసుగా అభివర్ణించారు. ఆయనో లొట్టపీసు ముఖ్యమంత్రి అంటే ఇంకా పలురకాలుగా నోరుపారేసుకుంటూనే ఉన్నారు. ఎసిబి విచారణ నుంచి బయటకు వస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడ వద్దన్నందుకు కూడా నోరుపారేసుకున్న తీరును చూశాం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదని అంటూ వీరావేశం ఎత్తుతున్నారు.కానీ, ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతుండటం చూస్తే.. కేసులో దమ్ముందని, తనకు చుట్టుకుంటోందని గమనించి ఉంటారు. అందుకే కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు బయలుదేరుతూ, ఎసిబి విచారణ నుంచి వచ్చిన తరవాత కూడ మీడియా ముందుకువచ్చి, ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విచక్షణా రహితంగా దూషించిన తీరు సభ్యసమాజం సిగ్గుతో తలదించు కునేలా చేసింది. కేసును రాజకీయ ప్రేరేపిత కుట్రగా చూపే ప్రయత్నంలో భాగంగా అసభ్యకర వ్యాఖ్యలను, అసంబద్ధ సవాళ్లను చేస్తున్నారు. నిజానికి నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయ పన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇక కెటిఆర్ స్థానంలో ఎవరుండి పార్టీని నడపాలన్నది వారి ముందున్న సమస్య. బహుశా కవిత ఈ భారన్ని భుజాన వేసుకునే అవకాశం లేకపోలేదు.

## "శనీశ్వర పూజతో అంతా శుభమే"

# శివ కేశవులకు ప్రీతి పాత్రం శని త్రయోదశి

**"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం;**
**ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" !**

భారతీయుల జ్యోతిషశాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు, కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్నగ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనివారానికి అధిపతి శనేశ్వరుడు. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనయే క్రమతి , అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్రవాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికర మయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించ డానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, జన్మరాశి నుండి లగ్నశని, మూడు, ఏడు, పదవ స్థానాలపై శనిదేవుని ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపుకుంటారు. వారంలో ఒకరోజు అంటే శనివారం నాడు శనీశ్వరుడు శని గ్రహాన్ని పాలిస్తుంటాడు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. అంతే కాకుండా ఈయన శని గ్రహానికి రాజు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు.కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాలగణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసు కోలేక, పార్వతీ దేవి తనకుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని పురాణాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాస మాడాడట ! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు, చేయని దొంగ తనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయబడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శని దేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. హనుమంతుడు శని దేవుడి లోని ఓంకారాన్ని నాశనం చేసినప్పుడు ఆయన శరీరంపై మచ్చలు గాయాలు అయినాయి. ఆ నొప్పి పోయి, సున్నితంగా తయారవ డానికి, హనుమంతుడు ఇచ్చిన నూనె సాయపడింది. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. నువ్వుల నూనెతో శనికి అభిషేకం చేయడం, శనిత్రయోదశి రోజున ఉపవాసం ఉండడం, రావిచెట్టుకి ప్రదక్షిణాలు చేసి ఆవనూనె తో దీపం పెట్టడం, నువ్వుల నూనెలో ముఖం చూసుకొని ఆ నూనెను దానం చేయడం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినప్పప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, నల్లని గొడుగు మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. తాంత్రిక విద్యల ప్రభావం నుంచి రక్షణ కోసం హోమం లేదా యజ్ఞాన్ని జరిపించాలి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అలాగే శని నాలుగవ ఇంట, ఎనిమిదవ యింట సంచరిస్తున్నప్పుడు కూడా చెడు ఫలితాలు ఇస్తాడు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయకారిగా ఉంటుంది. ఉదాహరణకు ఏ పని లేకుండా, ఖాళీగా తిరుగుతున్న వ్యక్తికి, ఉద్యోగం వస్తే, అది బద్ధకస్తుడు అయిన వ్యక్తికి మొదట కష్టంగా తోచినా, అది మంచి భవిష్యత్తును ఇస్తుంది. కాబట్టి ఆ తర్వాత ఆ కష్టం యొక్క విలువ తెలుస్తుంది. మనం పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు. శనివారానికి స్థితి కారకుడైన శ్రీమన్నారాయణుడు అధిపతి , త్రయోదశికి అధిపతి కామదేవుడు. అందుకే శనిత్రయోదశి శనికి ఇష్టమైన రోజు. త్రయోదశి తిథి శివుడికి ఎంతో ప్రీతికరమైనది. క్షీర సాగర మదనం జరిగి అమృతం ఉద్భవించిన తరువాత, హాలాహలాన్ని దిగమింగి తన కంఠంలో దాచుకొని లోకాలను కాపాడిన శివుడికి కృతజ్ఞతలు చెప్పడానికి దేవతలందరూ ఆయన వద్దకు వెళ్ళినది ఈ త్రయోదశి తిథి నాడే అని పురాణాల ద్వారా తెలుస్తుంది. శని త్రయోదశి ప్రదోష సమయాన శివుడికి అభిషేకం చేయడం చాల విశేషంగా లబిస్తుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...**

## జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం : ముగ్గురి మృతి

జగిత్యాల, నినాదం బ్యూరో చీఫ్, జనవరి10:



జగిత్యాల జిల్లాలో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించగా ముగ్గురి మృతి చెందారు. జగిత్యాల – ధర్మపురి ప్రధాన రహదారిపై తక్కళ్ళపల్లి అనంతరం మధ్య రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన అరవింద్, బత్తుల సాయి అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు వంశీని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. వారం రోజుల క్రితం వంశీ గల్ఫ్ నుండి వచ్చి తిరుపతి వెళ్లి వచ్చాడు. తిరుపతి ప్రసాదం ఇచ్చి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. సంఘటన స్థలాన్ని జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్, డిఎస్పి రఘు పరిశీలించారు.

# తొక్కిసలాట బాధితులకు వైకుంఠ దర్శనం

**కుటుంబ సభ్యలుతో కలపి 52మందికి దర్శన భాగ్యం - సిఎం చంద్రబాబు ఆదేశాలతో చర్యలు తీసుకున్నట టిటిడి**



తిరుమల: తిరుపతి తొక్కిసలాట బాధితులకు టిటిడి అధికారులు శ్రీవారి ప్రత్యేక దర్శనం కల్పించారు . సీఎం ఆదేశాల మేరకు క్షతగాత్రులకు టీటీడీ వైకుంఠ ద్వార దర్శనం చేయించింది. తొక్కిసలాటలో గాయపడి.. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వారందరికీ ఈ అవకాశం కల్పించారు. తొక్కిసలాట బాధితులతోపాటు వాళ్ల కుటుంబసభ్యులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం చేయిం చింది. మొత్తం 52మందికి వైకుంఠ ద్వార ప్రత్యేక దర్శనం కల్పించారు. సీఎం చంద్రబాబు, మంత్రుల పరామర్శ సమయంలో తిరుపతి తొక్కిసలాట బాధితులు ఇదే కోరుకున్నారు. తమకు వైకుంఠ ద్వార దర్శనం చేయించి.. ఇంటికి పంపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వారికి ఆ వెసులుబాటు కల్పించారు. క్షతగాత్రులు కోరిన మేరకు మొత్తం 52మందికి టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శనం చేయించారు. తిరుపతి స్విమ్స్‌లో ఇంకా 16మంది తొక్కిసలాట బాధితులకు చికిత్స కొనసాగుతోంది. క్షతగాత్రుల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది. డిశ్చార్జ్ అయిన 33మందికి 2లక్షల రూపాయల చొప్పున పరిహారం కూడా అంజేయ నున్నారు. బాధితులను ఇంటికి చేర్చే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంది. మరోవైపు తిరుపతి తొక్కిసలాటలో మరణించిన భక్తుల మృతదేహాలను వాళ్లవాళ్ల స్వస్థలాలకు తరలిస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత డెడ్‌బాడీస్‌ను కుటుంబసభ్యులకు అప్పగించారు. తిరుపతి తొక్కిసలాటలో ఉమ్మడి విశాఖకి చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు. నలుగురిలో లావణ్య, శాంతి, రజనీది విశాఖకాగా.. నాయుడుబాబుది నర్సీపట్నం. నలుగురి మృతదేహాలనూ.. వాళ్ల స్వగృహాలకు తరలించారు. మృతదేహాలు చూసి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా తిరుమలలో శుక్రవారం టీటీడీ పాలక మండలి అత్యవసర సమావేశం కానుంది. తొక్కిసలాట మృతుల కుటుంబాలకు పరిహారంపై తీర్మానం చేయనుంది. సాయంత్రానికి పరిహారం చెక్కులు అందించే యోచనలో ఉంది టీటీడీ బోర్డు. వైకుంఠ దర్శనాలు మూడురోజులకే పరిమితం చేయాలా.. మిగిలిన వారం రోజులకు టికెట్లు ఇవ్వాలా? అన్న అంశంపై అత్యవసర సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

# ఆరిక్ట్ ఇన్నోవేషన్ హబ్ తో 300 కొత్త ఉద్యోగాలు

## ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, (నినాదం): నూతన ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా, అంకుర సంస్థల చిరునామాగా తెలంగాణా దూసుకుపోతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. నెదర్లాండ్స్ కు చెందిన ఆరిక్ట్ సంస్థ రాయదుర్గంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఆరిక్ట్ నూతన ఫెసిలిటీ వల్ల 300 మందికి కొత్తగా ఉద్యోగాలు దొరుకుతాయని ఆయన అన్నారు. గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఐటీ రంగం సాధించిన విప్లవాత్మక వృద్ధి వల్ల రాష్ట్ర జిడిపి, తలసరి ఆదాయం జాతీయ సరాసరిని మించిపోయిందని శ్రీధర్ బాబు తెలిపారు. "ఐటీ వార్షిక ఎగుమతులు 30 బిలియన్ డాలర్లకు చేరకున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 6,000 అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి. చిన్న, మధ్య తరహా సాఫ్ట్ వేర్ సంస్థలు 1500 దాకా ఉన్నాయి. ప్రఖ్యాత సంస్థలు గ్లోబల్ సామర్థ కేంద్రాలు(జిసిసి) నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ అనుకూల పరిస్థితుల వల్ల ప్రతిభావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతున్నాయి. పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు అవసరం. ప్రభుత్వం ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో నైపుణ్యమున్న మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ నిలవబోతుంది. 'సుపరిపాలన అంటే మెరుగైన పౌర సేవలు ప్రజల ముంగిటకు చేర్చడం. ఈ అంశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ముందు వరుసలో ఉంది. ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందిస్తున్నాం. ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలనుకునే కంపెనీలను మనస్ఫూర్తిగా మాతో కలిసి పనిచేసేందుకు ఆహ్వానిస్తున్నాం' అని అన్నారు. 'హైదరాబాద్ అంటే టాలెంట్ సిటీ. టెక్ సిటీ. ఇన్నోవేషన్ సిటీ. స్టార్టప్స్ కు కేరాఫ్ అడ్రస్.. ఒక్క సాఫ్ట్ వేర్ రంగంలోనే కాదు ఫార్మా, బయోటెక్ తదితర రంగాల్లోనూ అనేక పరిశ్రమలున్నాయి. అన్ని రకాల పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, మానవ వనరులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. 'రోజుకో కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. దానితో పాటే సవాళ్లు కూడా వస్తున్నాయి. వాటిపై కూడా ఆవిష్కర్తలు దృష్టి సారించాల్సిన అవసరముంది. ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చి దిద్దుతున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరిక్ట్ సీఈవో రూపేష్ కుమార్, రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి సలహాదారు సాయి కృష్ణ, తెలంగాణ ఐటీ వ్యూహకర్త శ్రీకాంత్ లంక తదితరులు పాల్గొన్నారు.

### టీటీడీ, ప్రభుత్వ వైఫల్యంతోనే తొక్కిసలాట : భూమన కరుణాకర్‌రెడ్డి



**తిరుపతి, (నినాదం న్యూస్):** తొక్కిసలాట ఘటనకు టీటీడీ, ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నెలరోజులుగా వైకుంఠ ఏకాదశి పేరుతో సమీక్షలు నిర్వహించారే తప్పా ఆచరణలో తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. టీటీడీలో పనిచేసే వారు తక్కువయ్యారని పర్యవేక్షించేవారు ఎక్కువ అయ్యారని అన్నారు. దర్శనాలకు సంబంధించిన అంశం పూర్తిగా తిరుమల అడిషనల్ ఈవో వెంకన్నకు సంబంధించినది ఆయనకు చంద్రబాబు సేవ తప్ప భక్తుల సేవ కనబడటంలేదని విమర్శించారు. ఈ ఘటనలో అడిషన్ ఈవో వెంకన్నచౌదరితో పాటు ఎస్పీ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ఈవోను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానని చెప్పిన పవనానంద స్వామి దీనిపై మాట్లాడాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మోహిత్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై

## అవగాహన ఉండాలి

**: పురందేశ్వరి**



**పశ్చిమగోదావరి, జనవరి10 (నినాదం న్యూస్) :** చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నర్సాపురం వైఎన్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పురందరేశ్వరి హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ గావించారు. భోగి మంటలు వెలిగించి విద్యార్థులతో సంక్రాంతి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులకు సమగ్రమంతమైన, వికాసవంతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. సమాజ పరిస్థితులను తెలుసుకునే విధంగా విద్యాబోధన ఉండాలని చెప్పారు. చదువు అంటే పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు , ర్యాంక్స్ మెడల్స్‌కే పరిమితం కాకూడదని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలను దూరం చేసే శక్తి చదువుకే ఉందని దగ్గుబాటి పురందరేశ్వరి పేర్కొన్నారు.

## బస్సు టికెట్ ధరకే విమాన ప్రయాణం



**హైదరాబాద్,జనవరి 10 (నినాదం న్యూస్) :** సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రైవేట్ ట్రావెల్స్‌లో సీట్లు దొరికినా భారీ రేట్లతో జేబులు గుల్లయ్యే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా రైళ్లు, బస్సుల్లో ప్రయాణానికి సుమారు 10నుంచి 14 గంటల సమయం పడుతుండడంతో కొందరు విమానాలవైపు దృష్టి సారిస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న 10,11,12 తేదీల్లో కాకుండా 13వ తేదీన వెళ్లే వారు 1-2 గంటల వ్యవధిలోనే తమ ఊళ్లకు ప్రయాణించేలా విమానయానాన్ని ఎంచుకుంటున్నారు. 13వ తేదీన హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లాలంటే విమానపు టికెట్లు రూ.5వేల నుంచి అందుబాటులో ఉన్నాయి. అయితే, ఒకరోజు ముందు (12వ తేదీన) ఏసీ స్లీపర్ బస్సుల్లో వెళ్లాలంటే రూ.6 వేల నుంచి 7వేల దాకా డబ్బు వెచ్చించాల్సిన పరిస్థితి ఉంటోంది. సీటును బట్టి రేట్లను నిర్ణయిస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు సంక్రాంతి డిమాండును సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా వైజాగ్ ఒక్కటే కాదు.. రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు సైతం ఆయా వెబ్‌సైట్‌లలో ఫ్లైట్ టికెట్ల ధరలు తక్కువగా కనిపిస్తున్నాయి. పండగకు వెళ్లేవారు సరిగ్గా ప్లాన్ చేసుకుంటే ఏసీ స్లీపర్ బస్సుకు వెచ్చించే చార్జీలతోనే విమానంలో ప్రయాణం చేయవచ్చని ట్రావెలింగ్ నిపుణులు సూచిస్తున్నారు.

# రియల్‌ఎస్టేట్ రంగం అభివృద్ధికి కృషి

• **రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**




**విజయవాడ, జనవరి10 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులను సులభతరం చేస్తూ జీవోలు జారీ చేశామని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సరళమైన నిబంధనలు రూపొందించామని తెలిపారు. లే అవుట్‌లలో రోడ్లను 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించామన్నారు.15 మీటర్లలోపు భవనాల నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకుండా లైసెన్డ్ సర్వేయర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నామని, ప్రాపర్టీ షోల ద్వారా నిర్మాణ దారులు కొనుగోలుదారులకు అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం అవుతానని, ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కాగా భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు సంబంధించి నిబంధనలను సులభతరం చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ –2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ – 2017లో సవరణలు చేస్తూ వేర్వేరుగా ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకువచ్చామని అన్నారు. ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ చేశామని అన్నారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశామని చెప్పారు. 500 చ.మీ. పైబడిన స్థలాలు, నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లు తొలగిస్తూ జీవో జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీ.సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధన తొలగించినట్లు చెప్పారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశామన్నారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సులభం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేసినట్లు వివరించారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకోనుందని మంత్రి నారాయణ ప్రకటించారు.

# గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఐదేళ్లలో చేయలేని పనులు..ఆరు నెల్లలో చేసి చూపాం


**కాకినాడ :** జన్మంతా పిఠాపురం ప్రజలకి రుణపడి ఉంటానని తెలిపారు. పిఠాపురం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'వీరీ బలం వలన రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. నా గెలుపు ఆంధ్ర ఆత్మ గౌరవం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కావాలి. తిరుమలలో జరిగిన ఘటన బాధ కలిగించింది. సంక్రాంతి కి పిఠాపురంలో ఊరంతా పందిరి వేద్దాం అనుకున్నాను.. కానీ తిరుమల ఘటనతో తగ్గించి చేస్తున్నాను. కుదిరితే దసరా బాగా చేసుకుందాం.' అని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్లు కోసం బుగ్గలు నిమరడం, తల కాయలు నిమరడం కాదు. వీరీరు పిఠాపురం గెలిపించిన వ్యక్తి గిరిజనులకి రోడ్లు వేయించడానికి పని చేస్తున్నాడు. మనసు మానవ సహజం..రాజకీయాల్లో ఎవరు పెట్టుకోరు. అన్నమయ్య జిల్లాలో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు దాడి చేశారు. ఏపీ ప్రభుత్వం జీతాలతో బతికిన కుటుంబం నాది.. ఆ రుణం తీర్చుకోవాలి. మా నాన్న వీరీద దాడి జరిగితే ఎలా స్పందిస్తారో అలా స్పందించాను. 414 గ్రామాలు ప్రజలు డోలిలతో అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం వేల కోట్లు దుర్వినియోగం చేసింది. ఓట్లు కోసం కాదు.. నాకు లెక్కలు లేవు.' అని పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ గుర్రం జాషువా కవిత చదివి వినిపించారు. గత ప్రభుత్వాన్నీ నడిపిన పెద్ద మనుషులకు ఈ ఆరు నెలలు పాలన పట్ల తృప్తి లేదట.. గత ప్రభుత్వం డ్కెరీలను చంపేశారని తెలిపారు. ఏడీబీ రోడ్డును గత ప్రభుత్వం ఐదేళ్లు వదిలేసిందని.. గత ప్రభుత్వం స్కామ్ లలో రికార్డు సృష్టించిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అభివృద్ధిలో రికార్డు సృష్టించిందని వెల్లడిరచారు. పిఠాపురం మండలం కుమారపురంలో కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన మినీ గోకులంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను ఇక్కడి నుంచి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు అని ఈ సందర్భంగా సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశం రుణం తీర్చుకోవాలని ఈ సందర్భంగా యువతకు ఆయన పిలుపు నిచ్చారు. పల్‌ఎలె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక అని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అయితే గ్రామాల్లో విధులు నిర్వహించే క్రమంలో మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. తాము అండగా ఉంటామని అధికారులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. నెలల్లో ఏం చేశారని అడిగిన వారికి చెబుతున్నానంటూ .. తాము ఈ కాలంలో 12,500 గోకులాలు నిర్మించామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందన్నారు. భవిష్యత్తులో మరో 20 వేల గోకులాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. గత ప్రభుత్వం అమూల్‌ను తీసుకొచ్చి.. ప్రభుత్వ డెయిరీలను చంపేసిందని మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వం గోకులాలపై సైతం దృష్టి పెట్టలేదన్నారు. అయితే గోవులు, గోకులాలను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారు. మరోవైపు.. ఈ ఆరు నెలల్లో కూమిటి ప్రభుత్వం ఏమి చేసిందంటూ వైసీపీ అగ్రనేతలు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విధంగా సమాధానమిచ్చారు.

# ఉత్తర ద్వారా దర్శనానికి పోటెత్తిన భక్తులు



**అల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్) :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడి దర్శనానికి వీఐపీల తాకిడి. వైకుంఠ ఏకాదశి పురస్కరించు కొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు. వీరితోపాటు పెద్ద ఎత్తున వీఐపీలు, అధికారులు, వివిధ పార్టీ నాయకులు శ్రీవారిని దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి వస్తోందనగానే ఉత్తర ద్వార దర్శనమే గుర్తుకువస్తుంది. వైష్ణవాలయాలలో ప్రత్యేకించి ఏర్పాటు చేసే ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. అందుకనే ఈ రోజు తెల్లవారుజాము నుంచే ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. మనం ఇంతగా తపించిపోయే ఉత్తరద్వార దర్శనం ప్రత్యేకత ఏమిటీ అంటే, పాలసంద్రం మీద తేలియాడే విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి తిథినాడు వైకుంఠాన్ని చేరుకుంటారని ప్రతీతి. అందుకనే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అన్న పేరు వచ్చింది. మూడు కోట్ల ఏకాదశులకూ సమానం కావడం చేతనే ఆ పేరు వచ్చిందన్న వాదనా లేకపోలేదు. వైకుంఠంలోని విష్ణుమూర్తి దర్శనమే ఈ ఏకాదశి నాడు ముఖ్యమైన ఘట్టం కాబట్టి దీనికి వైకుంఠ ఏకాదశి అన్న పేరూ ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**చేవెళ్లల, జనవరి10 (నినాదం న్యూస్) :** చేవెళ్ల మండలం కోర్టు బార్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యా నందం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు అంతా కలిసి ఆవిష్కరించారు. న్యాయవాదులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీశైలం విఠల్, హరీశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రసాద్, శ్రీను, రోజా రెడ్డి, రామచందర్ గౌడ్ ప్రవీణ, పూజ, రవీందర్, కుమార్, వంశీకృష్ణ, మల్లేష్ యాదవ్, ప్రకాష్, అశోక్, భూపాల్, కుమార్ శివరాజ్ గౌడ్, మహేష్ ప్రశాంత్, శ్రీధర్, సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.


**ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్**

RBL BANK apno ka bank

**నమోదిత కార్యాలయం:** 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్- 416001. **నేషనల్ ఆపరేషన్ సెంటర్:** టెక్నిప్లెక్స్-1, 9వ అంతస్తు, ఆఫ్ వీర్ సవార్కర్ ఫ్లైఓవర్, గోరేగావ్ (వెస్ట్), ముంబయి- 400062

**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8&9తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు రుణ ఖాతా నెం. 609000998621కి** సంబంధించి **తేది: 14 అక్టోబర్, 2024తో** జారీ చేసిన డిమాండు నోటీసు ప్రకారము **రుణగ్రహీత/లు శ్రీ తమ్ము బుల్లి బసవయ్య (రుణగ్రహీత) మరియు శ్రీమతి సంబ్రాజ్యం తమ్ము (సహ-రుణగ్రహీత)** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **11.10.2024** నాటికి బకాయి మొత్తం **రూ. 1871409.44/-** లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ రుణగ్రహీత రుణ బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకందారు **తేది: 08 జనవరి, 2025న సా.5.00 గం.లకు** స్వాధీనం చేసుకోడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

**స్థిరాస్తి వివరణ**
శ్రీ తమ్ము బుల్లి బసవయ్యచే యజమానింపబడుతున్న ఇల్లు మరియు ఆర్‌సిసి భవనముతో 484 చ.గ.లు లేదా 406.56 చ.మీ.ల విస్తీర్ణము, ఎస్‌ఆర్‌ఓ రేపల్లి వద్ద డాక్యుమెంట్ నెం. 1350/2020తో నమోదై ఉండి గుంటూరు జిల్లా, నిజాంపట్నం మండలం, అడవులదీవి, హర్నిపేట పంచాయతీ, డి.నెం. 1-68, సర్వే నెం.53 గల నివాస ఆస్తి యొక్క నమోదిత తనఖా/చట్టబద్ధ తనఖా. **సరిహద్దులు: తూర్పు:** ర & భ రోడ్డు 36, **దక్షిణం:** బొడుగు నాంచారయ్య స్థలము 121, **పడమర:** లంక యేసుబాబు స్థలము 36, **ఉత్తరం:** తిరుమలశెట్టి రాజాబాబు స్థలము 121.

SARFAESI చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనల క్రింద పైన తెలిపిన మొత్తమును మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు మా బ్యాంక్‌చే వెచ్చించిన ఖర్చులతో చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తి అనగా పైన తెలిపిన ఆస్తి విడిపించుకొను హక్కు మీకు కలదు.

**ప్రదేశము: గుంటూరు** — **అధీకృత అధికారి,**
**తేది: 08.01.2025** — **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**



**ICICI Home Finance**

**కార్పొరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059.
**బ్రాంచ్ ఆఫీస్:** సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం. 5-37-155, 4/15 బ్రాడిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002. **బ్రాంచ్ ఆఫీస్:** గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (G) | (H) | (I) |
| 1 | బోధనంపాటి రామారావు (రుణగ్రహీత) భోధనంపాటి రమణ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. LHGTR00001391055 | ఆంధ్ర ప్రదేశ్, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లా, గురజాల గ్రామం, డోర్ నెం. 7-124, వార్డు నెం.7 వద్ద ఇల్లు. | రూ. 1503465.06 (04 జనవరి, 2025 నాటికి) | రూ. 14,78,700<br>రూ. 1,47,870 | 07 ఫిబ్రవరి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 14 ఫిబ్రవరి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 13 ఫిబ్రవరి, 25 | భౌతిక స్వాధీనత |
| 2 | సలాం బిన్ బారిక్ (రుణగ్రహీత) హీన మరియం (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. NHKKY00001474312 | తెలంగాణ, హైదరాబాద్, బంజారాహిల్స్, ఫస్ట్ లాన్సర్, ఖాజా నగర్ వద్ద ఉన్న జిహెచ్‌ఎంసి ఇం.నెం. 8-2-723/2 & 8-2-723/1 బంజారా స్క్వేర్, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.101 మరియు 102. | రూ. 7702247.02 (04 జనవరి, 2025 నాటికి) | రూ. 94,15,800<br>రూ. 9,41,580 | 07 ఫిబ్రవరి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 14 ఫిబ్రవరి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 13 ఫిబ్రవరి, 25 | భౌతిక స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-eauctions.samil.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **13 ఫిబ్రవరి, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **13 ఫిబ్రవరి, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **13 ఫిబ్రవరి, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను. తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారిని 9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
**తేదీ: 11.01.2025** ప్రదేశం: పల్నాడు, హైదరాబాద్ — **CIN: U65922MH1999PLC120106**



**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

**బంజారా హిల్స్ 2 (13006)**
రీజినల్ ఆఫీస్: హైదరాబాద్ నార్త్
నెం. 3-5-168/1234, 1వ అంతస్తు, శాంతి టాకీస్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విమోచన ప్రకటన**

**1. మెస్సర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) సి-9, 2వ అంతస్తు, బంజారా గార్డెన్స్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ- 500034. 2. శ్రీ చల్లా రమేష్ తండ్రి నాంచారయ్య చల్లా, 2-127, అమెరికన్ హాస్పిటల్ వెనుక, కొండపల్లె, విటిపి: కొండపల్లి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521228 మొబైల్ నెం. 9949259411 డైరెక్టర్. 3. ఇంజేటి రూప భర్త సునీల్ గంధం రెసిడెన్సీ భవన్ 3 న్యూ బోయిన్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500011. మొబైల్: 9133877930 డైరెక్టర్. 4. రాజేశ్వరి బతుయెల్ కంకిపాటి భర్త బాబ్జీ, ఇ.నెం. 29-140/2/5, ఫ్లాట్ నెం.59, సర్వే నెం.325/1, దినాకర్ నగర్, నేరేడ్‌మెట్, మల్కాజ్‌గిరి సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 500056 మొబైల్ నెం. 7013182438 హామీదారు మరియు తనఖాదారు.**
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇక ముందు "చట్టము"గా వ్యవహరించబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు-మెస్సర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద ఈ నోటీసు జారీచేసి చట్టము క్రింద కెనరా బ్యాంక్, బంజారా హిల్స్-2 బ్రాంచ్ 13006, హైదరాబాద్, తెలంగాణ (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారును నియమించినారు.
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత/సంస్థ అయిన మెస్సర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా శ్రీ చల్లా రమేష్, శ్రీమతి ఇంజేటి రూప (డైరెక్టర్స్) మరియు శ్రీమతి రాజేశ్వరి బతుయెల్ కంకిపాటి (హామీదారు మరియు తనఖాదారు) లను డిమాండ్ చేస్తూ రూ. 1,23,27,214.70 (రూపాయలు ఒక కోటి ఇరవై మూడు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల పద్నాలుగు మరియు పైసలు డెబ్బై మాత్రమే) మరియు వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని డిమాండ్ చేస్తూ తేది: 31.07.2023తో డిమాండ్ నోటీసును జారీచేసిన విషయము మీకు విదితమే.
కానీ డిమాండ్ నోటీసులలో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున అధీకృత అధికారి స్వాధీనతా నోటీసు తేది: 07.10.2023 నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకుని మరియు అట్టి లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనతా నోటీసును మన తెలంగాణ (తెలుగు) & ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 10.10.2023న ప్రచురించినారు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడుతూ SARFAESI యాక్టు, 2002లోని నిబంధనలు అనుసరించి తేది: 04.01.2025 నాటికి రూ. 1,57,32,584.50/- (రూపాయలు ఒక కోటి యాభై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల ఎనభై నాలుగు మరియు పైసలు యాభై మాత్రమే) + తదుపరి వడ్డీ, ధరలు మరియు వ్యయములతో పూర్తిగా ఈ నోటీసు స్వీకరణ తేది 30 రోజులలోగా చెల్లించి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మరియు రీ క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి మరియు తుది అవకాశముగా మీ అందరికి తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు చట్టం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు దిగువ తెలిపిన విధానములలో ఒకదానిని ఎంచుకొనెదరని ఈ దిన పత్రికలో ప్రచురించబడును.
i. సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా ii. ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా iii. ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
**స్థిరాస్తి వివరములు:** రంగారెడ్డి మరియు జిహెచ్‌ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ క్రింద నేరేడ్‌మెట్, దినకర్ నగర్ వద్ద సర్వే నెం. 325/1లో 276.0 చ.గ.లు లేదా 230.73 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.59 పై 960 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి నెం. 29-1407/2/5తో గల నివాస గృహం యావదాస్తి బ్యాంక్‌కు న్యాయబద్ధ తనఖా. సదరు ఆస్తి డైరెక్టర్ శ్రీమతి ఇంజేటి రూప యొక్క అత్తగారి అయిన శ్రీమతి బి.కె. రాజేశ్వరి పేరున కలదు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : రోడ్డు, తూర్పు : ఇం.నెం. 28-143/60, పడమర : ఇం.నెం. 28-143/58.
సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనవచ్చును. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును. సదర చట్టము క్రింద/ లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 04.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# సీనియర్ జర్నలిస్టు విజయ్ మృతి బాధాకరం

**- సంతాపం తెలిపిన ప్రెస్ క్లబ్, వెల్ఫేర్ కమిటీ, స్టాపర్స్ అసోసియేషన్**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్) :** సీనియర్ జర్నలిస్టు విజయ్ హఠాన్మరణం చెందడం బాధాకరమని, ఆయన సేవలు మరువలేనివని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున విజయ్ గుండె పోటుతో హఠాన్మరణం చెందడంతో నిజామాబాద్ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి ప్రెస్ క్లబ్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ, స్టాఫ్ రిపోర్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్టు విజయ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు విజయ్ కబురు, ఆంధ్రభూమి మన తెలంగాణ, అక్షర విజేత జర్నలిస్టుగా పని చేశారని సమాజానికి ఉపయోగపడే ఎన్నో కథనాలు, వార్తలు రాసారని, ఆయన మన మధ్య లేకపోవడం పత్రికా లోకానికి తీరనిలోటని అన్నారు.

# టీవీయూవీ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి10 (నినాదం న్యూస్) :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి అశోక్ శుక్ర వారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం టివియువి అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడంలో టివియువి ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టివియువి రాష్ట్ర కో వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, నిజామాబాద్ నగర కన్వీనర్, సుభాష్, నవిన్ , అజయ్ పాల్గొన్నారు.

నినాదం

శనివారం, తెలంగాణ
11 జనవరి 2025
www.ninadam.co.in

# సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత..

- రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి
- నూతన సహకార సంఘాల ఏర్పాటు
- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**సత్తుపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు. బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కొత్తగూడెం- పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు





ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సోసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయు దయానంద్ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలో బీటి రోడ్డు, సహకార సంఘం భవనం నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, సహకార సంఘం ద్వారా రైతులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మన వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు గనుక, రైతుల కష్టనష్టాలు తెలుసుకొని దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని, త్వరలో యాతాలకుంట వద్ద టన్నెల్ పూర్తి చేసుకుని సత్తుపల్లి, వేంసూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అభివృద్ధి పనుల కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు, రైతులకు ఉపయోగపడే చెక్ డాం, పొలాలకు వెళ్లే దారులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారి సింహాద్రికి పితృవియోగం

- భౌతికకాయానికి నివాళులర్పించిన మేకలమల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం, జనవరి10 (నినాదం న్యూస్):** అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ గారు అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవఅధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్న తండ్రి లేని లోటు ఏ కుమారుడికైనా తీవ్ర దిగ్భ్రాంతికల విషయమని, లోటును ఎవరు పూడ్చలేరని కానీ కాల నిర్ణయానికి ఎవరు అతీతులు కాదని, ధైర్యంగా ఉండాలని సింహాద్రి యాదవ్, చిత్తారి విశ్వనాథంను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న కనక బండి విజయలక్ష్మి పద్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, పగడాల నాగరాజు, బమ్మిడి శ్రీను పొదిలి సతీష్ వాగదాని పుల్లారావు, మొరి మేకల కోటయ్య సత్తి వెంకన్న మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు, బండారు ప్రభాకర్, ఫంకు మురళి, బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు, తెల్లబోయిన రమణ పుచ్చకాయల వెంకటేశ్వర్లు పుచ్చకాయల కృష్ణ, పుచ్చకాయల వీరభద్రం, కొప్పుల నర్సింగరావు చింతలచెరువు కోటేశ్వరరావు, ఎర్రబోయిన చిన్న వెంకటయ్య వాగదాని రామాంజనేయులు, యాదవ సంఘం ముఖ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జత్‌సింగ్‌కు మద్దతుగా సీపీఎం ప్రదర్శన



**ఖమ్మం, జనవరి10( నినాదం న్యూస్):** రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ పంజాబ్ సరిహద్దులో ఖనేరీలో 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ దలైవాల్‌కు మద్దతుగా శుక్రవారం సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సుందరయ్య భవన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రపంచ బ్యాంకు విధానాలు, మరియు కార్పోరేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలు ఫలితంగా భారత్ దేశం వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందటం లేదు అని విమర్శించారు. అంబానీ కోసం, ఆదానీ కోసం బడా ప్రపంచ పారిశ్రామికవేత్తలు కోసం మోడీ 24 గంటలు పని చేస్తున్నారు అని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాపాడటానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని, ఈ దేశంలో రైతులు ఆత్మహత్య చేసుకోనే విధంగా మోడీ విధానాలు వున్నాయి అని ఆరోపించారు . మూడు రైతు చట్టాలను కార్పొరేట్ సంస్థలు కోసం తెచ్చారని ఇవి అమలు అయితే రైతులు ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బ తిని దేశం దివాలా తీయడం ఖాయం అని ఆరోపించారు. దేశంలో వున్న రైతులు బాగుపడాలని నిరవధిక దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ కు ఏమైనా జరిగితే మోడీ భాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల పోలీసుస్టేషన్‌ను తనిఖీచేసిన ఎస్పీ

**కొడంగల్, జనవరి 10 నినాదం న్యూస్):**
దుద్యాల మండలంలోని నూతన పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్లో ఉన్న పలు రికార్డులను పరిశీలించిన ఆయన పోలీసు సిబ్బందికి శాంతిభద్రతల పరిరక్షణ,100 దయల్, గ్రామాల్లో పెట్రోలింగ్ చేయడం వంటి పలు అంశాలపై తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య చైతన్య వేదిక కాలమానిని ఆవిష్కరించిన జిల్లా జడ్జి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్):** ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా జడ్జి కుంచాల సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ ప్రజలకు ప్రజారోగ్యంపై స్వచ్ఛందంగా అవగాహన కలిగించడం హర్షించదగిందని, వృత్తి తో పాటు ప్రవృత్తిగా ఖాళీ సమయాల్లో ప్రజలను ఆరోగ్యం పట్ల చైతన్యం పరచడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వీటితోపాటు రక్తదాన శిబిరాలను నిర్వహించాలని, రక్తం దానం పట్ల అవగాహన కలిగిస్తూ రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపకులు , రాష్ట్ర కన్వీనర్ శ్రీఘన్పూర్ వెంకటేశ్వర్లు, జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ ఇన్నమూరి, సంస్థ డివిజన్ కన్వీనర్లు నిజామాబాద్ రూరల్ నుండి వైశంకర్, బోధన్ యాదమ్మ, ఆర్మూర్ జక్కుల మోహన్, నిజామాబాద్ అర్బన్ ప్రవీణ్ రెడ్డి తో పాటు మండలాల కన్వీనర్లు రాజేందర్ ,స్వామి, విమలేశ్వరి, సురేందర్, నాగేందర్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలో మ్యాపింగ్ చేయాలి
- ఎన్.హెచ్. పై ప్రమాదం జరిగితే 1033 సంప్రదించాలి
- ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డు ఉండాలి
- రద్దీ ఉన్న ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలు తొలగింపు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం జనవరి 10( నినాదం న్యూస్):** రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని జాతీయ రహదారులు, మెయిన్ రోడ్డులలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మార్క్ చేసుకొని, ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలి అనే విషయమై మ్యాపింగ్ చేయాలని, యాక్సిడెంట్ స్పాట్ సమీపంలోని ఆసుపత్రులలో కనీస అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 కు ఫోన్ చేయాలని, దీనిపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్, బస్ బే ల వద్ద ఆపేలా డ్రైవర్లకు సూచనలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రభుత్వంలోని డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ వచ్చేందుకు ఆటో అడ్డ వద్ద ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు ఉంటే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, డిపిఓ ఆశాలత, డిఎం%డ%హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్టీవో వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాసులు, విద్యా శాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డా. రాంబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్టు

- 461 గ్రాముల గంజాయి, ఐదు సెల్‌ఫోన్లు, కారు, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్) :** నగరంలోని వినాయక్ నగర్‌లో గంజాయి విక్రయిస్తున్నఓ ఇంటిపై 4వ టౌన్ పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ పట్టణ సీఐ శ్రీనివాస్ రాజ్ తెలిపారు. శుక్రవారం వినాయక్ నగర్ లోని ఒక ఇంటిలో గంజాయి అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నాలుగో టౌన్ పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులు ఆకాష్, రోహిత్ కుమార్, శివరానా రామతేజ్ రెడ్డి, రాకేష్, ఒక మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి 461 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లు, ఒక కారు, గంజాయి ప్యాకింగ్ చేయడానికి ఉపయోగించే 18 ఖాళీ ప్లాస్టిక్ కవర్ లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి శుక్రవారం ఐదుగురిని కోర్టులో హాజరు పరచి రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతో గంజాయిని నిర్మూలించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, ఏమైనా సమాచారం ఉంటే తమకు తెలపాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై, కాలేజీ యాజమాన్యం తమ విద్యార్థుల కదలికలపై దృష్టి సారించాలని సూచించారు.

## విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

- ప్రిన్సిపాల్‌ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ ల విద్యార్థిని, విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సన్నద్ధం చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐఈవో మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల అనంతరం చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో ఇదివరకే సిలబస్ పూర్తి చేసినందున మరోసారి రివిజన్ తో పాటు ప్రయోగశాలలో ప్రాక్టికల్స్ అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రయోగశాలలో అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చుకోవడానికి ఇంటర్ బోర్డు డబ్బులు సమకూరుస్తుందని అన్నారు. ప్రయోగ పరీక్షలకు ప్రయోగశాలలు సిద్ధం చేయాలని, ప్రతి కళాశాలలో సి. సి. కెమెరాలు బిగించాలని ఆదేశించారు. అర్ధ సంవత్సరం పరీక్షలలో వచ్చిన మార్కులను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణతో పాటు ఎంసెట్, ఎప్ సేట్ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలను ధరించి భోగి పండ్లతో మొదలుకుని భోగి మంటలు, బొమ్మల కొలువులు నిర్వహించారు. అబ్బాయిలు రంగురంగుల గాలిపటాలు ఎగురవేయగా, అమ్మాయిలు రంగురంగుల ముగ్గులు వేయడంతో పాఠశాల ఆవరణ అంతా సందడిగా నెలకొందని పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకుమారి తెలిపారు.ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణరెడ్డి, ఏజీఎం శివాజి, జోనల్ కోఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపాల్స్, డీన్, ఏవో, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్) :** నిజమాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ ల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమాలపూడి రవి కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి చంద్ర విఠల్, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**అల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్):** ముక్కోటి ఏకాదశి సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ ఈటల రాజేందర్. ఈటల రాజేందర్ సతీమణి జమునారాణి అల్వాల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్, సురేష్ రాజకీయ నాయకులు పాల్గొన్నారు ఆలయ సిబ్బంది చక్కని ఏర్పాటు చేసి భక్తులకు ఆటంకం కలగకుండా చూసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలియా సిబ్బంది వెంకటరెడ్డి, సురేందర్ ,వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ , రాము భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

- వేడుకలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి ఆర్ కే నగర్ సినిపోలీస్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, కన్నా, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శోభన్ ముదిరాజ్, యాదగిరి, శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సత్యమూర్తి, బ్రమయ్య, సత్యనారాయణ, రామ్ చందర్, కన్నెమల్ల నాగరాజు, పిట్టల నాగరాజు, ఆగమయ్య, బాలరాజు యాదవ్, పీవీ సత్యనారాయణ, బల్ రాజ్ యాదవ్, అగమయ్యా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీలో సత్తా చూపిస్తున్న రిషికేష్



**నర్సంపేట, జనవరి 10(నినాదం న్యూస్ ):** నుండి సైబర్ సెక్యూరిటీ రంగంలో నాగపూరి రిషికేష్ తన సత్తా చాటుతున్నాడు. సైబర్ సెక్యూరిటీ తో పాటు డిజిటల్ కంటెన్ట్ సృష్టించడంలో భాగస్వామీ అవుతున్నాడు. సరిహద్దులను రక్షించడం, ఏతికల్ హ్యాకింగ్, నెటవర్క్ సెక్యూరిటీ పై అభిరుచిని కనబరుస్తున్నాడు. నైపుణ్యాలతో సృజనాత్మకతను కలిపి తన దయినా ముద్ర ఉండేలా రిషికేష్ ప్రతిభ కనబరుస్తూ పలువురి మన్ననలు పొందుతన్నాడు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి
### - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి జనవరి 10, (నినాదం న్యూస్):** ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం చెల్పూర్ లోని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీఓ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించడంతో పాటు కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. నేటి నుంచి 31 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు డ్రైవర్లకు దృష్టి లోపం ఉండడం కూడా ఒకటి అని, చాలామంది డ్రైవర్లకు అవగాహన లేక కంటి పరీక్షలు చేయించుకోరని, దాంతో వారికి దృష్టిలోపం ఉన్న విషయం వారికే తెలియదన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రోడ్డు రవాణా శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో హెవీ డ్రైవర్లకు, పాఠశాల, కళాశాల డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్, చిట్యాల సిఐ మల్లేష్, ఆర్టీఓ ఏఓ శ్రీనివాస్, ఆప్తమాలజిస్ట్ రవికుమార్, గణపురం ఎస్ఐ అశోక్, ఏఎంవీఐ లు సుందర్ లాల్, శ్రీనివాస్, సిబ్బంది, వైద్య సిబ్బంది

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి
### -సిఐ బండారి కుమార్



**వెంకటాపురం(నూగూరు), జనవరి 10,నినాదం న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వెంకటాపురం సిఐ బండారి కుమార్ హాజరైయ్యారు ఈసందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లాంగిస్తే చట్టపరమైన చర్యలను వివరించారు మైనర్ లు వాహనాలు నడపరాదు అని ఆలా ఎవరైనా చేస్తే తల్లి దండ్రులు శిక్ష అనుభవించాల్సి వస్తుంది అని విద్యార్థులు ఇవి అన్ని దృష్టిలో ఉంచుకొని మంచి నడవడికతో మెల్లగాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యయుడు జివివి సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఎస్ఐల బదిలీ






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని పలిమెల ఎస్సై తమాషా రెడ్డి కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు, భూపాలపల్లి సిసిఎస్ ఎస్సై జంగిలి రమేష్ ను పలిమెల పోలీస్ స్టేషన్ కు, భూపాలపల్లి ఫస్ట్ ఎస్సై సుధాకర్ ను టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు, భూపాలపల్లి సిసిఎస్ ఎస్సై సాంబమూర్తిని భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు ఫస్ట్ ఎస్సైగా బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

## జిల్లా కోర్టులో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**భూపాలపల్లి, జనవరి 10(నినాదం న్యూస్):** తెలంగాణ సంస్కతి సంప్రదాయాలు ప్రతిభింబించే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళా సిబ్బంది న్యాయవాదులు రంగవల్లులతో కోర్టు ప్రాంగణాన్ని మెరిపించారు. పోటీల్లో విజేతలకు జిల్లాప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలని కోరారు. అలాగే జిల్లా ప్రజలకు, సిబ్బందికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , న్యాయవాదులు పగడాల ఆనందరావు , మంగళంపల్లి రాజకుమార్ , ఎన్. ప్రశాంత్ , పరానంది సురేందర్ , ఎం.డి. రఫీక్ , కే. అక్షయ , జి. ప్రియాంక , మచ్చ వసంత , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల సాధనకు మంత్రి సీతక్క పోరాటం
### -జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గిరిజన, ఆదివాసీల హక్కుల సాధన కోసం రాష్ట్ర మంత్రి సీతక్క పోరాటం చేస్తున్నారని భూపాలపల్లి జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్ అన్నారు. అఖిల భారత గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ నేతృత్వంలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్కాలనీలో వారం రోజుల పాటు జరుగుతున్న శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదానికి మంత్రి సీతక్క కట్టుబడి ఉన్నారని, ఈ నినాదంపై రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని ఆయన గుర్తు చేశారు. గిరిజనులు, ఆదివాసీల అండతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వారి హక్కులను కాలరాసేలా పనిచేస్తోందని విమర్శించారు. కొన్ని పార్టీలు కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల్లో వైషమ్యాలను పెంచి పబ్బం గడుపుకొంటున్నా యని ఆరోపించారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్‌ని కేంద్రంలో అధికారం లోకి తీసుకురావడానికి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి కలిసి రావాలన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- సరస్వతీ పుష్కరాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- అధికారులు సమన్వయంతో సమిష్టిగా సక్సెస్ చేయాలి
- రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** కాళేశ్వరం క్షేత్రంలో పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం మహదేవ్పూర్ మండలం కాళేశ్వరంలో మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలు, మహా కుంబాబిషేకం, ఆలయ అభివృద్ధి పనులపై లైన్ డిపార్ట్ మెంట్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఈఓ కార్యాలయంలో ఏర్పాట్లు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వచ్చే నెల 7 నుండి 9 వరకు మూడు రోజుల పాటు మహా కుంబాబి శేఖం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కుంభాభిషేకానికి రాజగోపురంపై ఒకే సారి 20 మంది వరకు నిల్చోడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు 19 లైన్ డిపార్ట్ మెంట్ ల ద్వారా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్ని శాఖల సమన్వయంతో పని చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి , ఇతర జిల్లాల నుండి సుమారు రోజుకు 50 వేల మందికి పైగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందని వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, వన్ వే రూట్ ఏర్పాటు చేసి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ద్వారా అన్ని డిపోల నుంచి ప్రత్యేక బసు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రూరల్ వాటర్ శాఖ ద్వారా సురక్షిత మంచి నీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది పరిసరాలలో మహిళలు బట్టలు మార్చుకునేందుకు కొన్ని శాశ్వత గదులతో పాటు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, జన సందోహం ఉండే చోట చలువ పందిళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు టీమ్ వర్క్ చేయాలని, చేసే విధుల్లో ఒక్కరిపై భారం పడకుండా అందరూ భాధ్యత తీసుకోవాలని అన్నారు. అందరు సమన్వయంతో కలిసికట్టుగా కార్యక్రమాలను విజయ వంతం చేయాలని తెలిపారు. తిరిగి తాను కుంబాబిషేకానికి వస్తానని. అప్పటి వరకు మిగిలిన పనులు పూర్తి కావాలని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ మారుతి, రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిజిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, దేవాదాయ శాఖ పరకాల డివిజన్ ఇనస్పెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యం

ఐక్య పోరాటాలు చేసినప్పుడే తమ హక్కులు సాధ్యమవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నల్లబెల్లి మండల కేంద్రం లోని గౌడ కులస్తుల ఆరాధ్యుడైనా శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం ఆవరణలో మోకు దెబ్బ నూతన సంహోత్సరం 2025-25 క్యాలెండరు ను శుక్రవారం మోకుదెబ్బ రమేష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు తమ సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ వెన్నంటి ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు అత్యధిక స్థానల్లో పోటీ చేయడంతో పాటు గెలిచి తమ సత్తా చాటాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే గౌడ అభ్యర్థులను గౌడ కులస్తులు ఓటేసి గెలిపించి ఐక్యతను చాటాలాన్నారు. గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ కృషి చేస్తుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులు రాజకీయ, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.నియోజకవర్గంలో బీసీ లలో మెజారిటీ సామాజిక వర్గమైన గౌడ కులస్తులు ఐక్యత లేని కారణంగా అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐక్యంగా ఉండి మన హక్కులు మనం సాధించుకోవాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. మోకుదెబ్బనల్లబెల్లి మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, జిల్లా నాయకులు తడుక



అశోక్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చిక రవీందర్ గౌడ్,మండల కోశాధికారి ముత్యాల కుమార్ గౌడ్,కోటగిరి నారాయణ గౌడ్,పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రచార కార్యదర్శి ముత్యాల రాజేందర్ గౌడ్, నాగపూరి సాగర్ గౌడ్, సట్ల రమేష్ గౌడ్,చిర్ర రమేష్ గౌడ్,నల్ల బెల్లి, నాగరాజు పల్లి, కన్నారావు పేట, రామతీర్థం, గుండ్ల పహాడ్,గాదెగోని రమేష్ గౌడ్, ఉట్కూరి రమేష్ గౌడ్,సట్ల వెంకట్ గౌడ్,తండ రాజు గౌడ్,కంకటి రమేష్ గౌడ్, ముత్యాల సాంబయ్య గౌడ్, ఎరుకొండ రాజాలు గౌడ్, తడుక బీం గౌడ్, మేడిపల్లి ఐలయ్య గౌడ్, నాతి రాజేందర్ గౌడ్, చుక్క సాంబయ్య గౌడ్, గాదెగోని శ్రీధర్ గౌడ్, కొయ్యల అశోక్ గౌడ్, బూర రామన్న గౌడ్, సుధగాని శంకర్ గౌడ్,నాతి వినయ్ గౌడ్, మేడిపల్లి లక్ష్మయ్య గౌడ్, ఉట్కూరి కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## మహిళలు ఉచిత నైపుణ్య శిక్షణతో ఉపాధి పొందాలి



, జనవరి 10(నినాదం ):మహిళలు ఉచిత నైపుణ్య శిక్షణతో ఉపాధి పొందాలని మాతృభూమి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏ. మోహన్ రావు అన్నారు. ప్రతిభ, ఎఫ్ఎం ఎం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్, కుట్టు మిషన్ శిక్షణ అనంతరం సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహన్ రావు మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు ఇతరులకు ఉపాధి పొందేలా చూడాలన్నారు. కుటుంబాన్ని పోషించడానికి స్వయం ఉపాధి దోహదం చేస్తుందని మోహన్ రావు తెలిపారు. అంగన్వాడీటీచర్ల రాష్ట్ర అధ్యక్షులు నల్లా భారతి మాట్లాడుతూ అతి ఖరీదయినా మగ్గం వర్క్ శిక్షణ అట్టడుగు స్థాయి మహిళలకు స్వచ్ఛంద సంస్థలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరాగాని సుదర్శన్ గౌడ్, నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, నాగేల్లి సారంగం గౌడ్, రమాదేవి, నాడేం లక్ష్మి, ఎర్ర శ్రీ కాంత్, అజయ్ కుమార్, అమర్, వెంకట్ రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాతృభూమి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏ మోహన్ రావ్ మాట్లాడుతూ మహిళలు ఉచిత నైపుణ్య శిక్షణ ద్వారా తాము ఉపాధి పొందుతూ ఇతరులకు ఉపాధి అవకాశాలు పొందేలా శిక్షితులు అయి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.కుటుంబాన్ని పోషించడానికి తమవంతు సహాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అంగన్ వాడి టీచర్ల అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ అట్టడుగు మహిళలకు అందుబాటులో లేని ఖరీదైన మగ్గం వర్క్ నైపుణ్యాన్ని కూడా ఉచితంగా నేర్పించడం స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయమైనధని అన్నారు.ఇంకా నూతన మోడల్స్ లో కంప్యూటర్ ఎంబ్రాయిడరీ లాంటివి కూడా నేర్చుకోవాలని కోరారు. ప్రతిభ సంస్థ అధ్యక్షుడు గిరగానీ సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతిభ కల్గిన బీద మహిళకు వారి నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మా సంస్థ చాలా కాలం నుండి ఎన్నో కార్యక్రమాలు చేసిందని ఇక నుండి కూడా మా సహకారం కొనసాగిస్తుందని అన్నారు. తర్వాత ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.మరియు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగేల్లి సారంగం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి మగ్గం శిక్షకురాలు నాడెం లక్ష్మి, ఎఫ్ ఎం ఎం సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ గారు ఎఫ్ఎంఎం మేనేజర్ అజయ్ కుమార్, అమర్ మరియు వినియోదారుల ఆర్గనైజర్ ఎలుకట్టి వెంకట్ రామ్ నరసయ్య మగ్గం శిక్షణ మహిళలు మరియు టైలరింగ్ శిక్షణ మహిళలు పాల్గొన్నారు

## రైతులకు బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర



**నర్సంపేట, జనవరి 10(నినాదం):** రైతు భరోసా ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. నల్లబెల్లి మండల కేంద్రం లోని తన స్వగృహం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. బోగస్ గా బోనస్ పేరు చెప్పి రైతుల నెత్తిన కుచ్చు టోపీ పెడుతున్నదన్నారు.రైతు భరోసా ఇవ్వకుండా అనేక షరతులు విదిస్తున్నదని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ లేదు, సన్న వడ్లకు బోనస్ రేవంత్ ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. యూరియా కొరత, కరెంటు కోతతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులు 85.24 కోట్లు33,958 రైతుల ఖాతాల్లో వేయాలని,పెట్టుబడి సాయం షరతులు లేకుండా చెల్లించాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రైతు పండువగా సంక్రాంతి



**మంగపేట, జనవరి 10 ( నినాదం న్యూస్ )** : సంక్రాంతి రైతు పండుగని మంగపేట ఎంఈఓ పొదెం మేనక అన్నారు. మండల కేంద్రంలోని మంగపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. పాఠశాలలో భారీస్థాయిలో భోగి మంటలు వేశారు. రంగు రంగుల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా మంగపేట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు( మంగపేట ఎంఈఓ) పొదెం మేనక మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం, కాలంలో మార్పులు సంభవించడం, పంటలు ఇంటికి చేరుకోవడం వంటి వాటికి చిహ్నంగా రైతు పండగగా సంక్రాంతిని జరుపుకుంటామని అన్నారు. భావి తరాలకు తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయడానికి పాఠశాలలో ముందస్తుగా ఈ సంక్రాంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా సునీల్



**వెంకటాపురం (నూగూరు), జనవరి 10,నినాదం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన బొల్లె సునీల్ బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా శుక్రవారం నాడు ఎన్నికైయ్యారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రంగా కిరణ్ ఆధ్వర్యంలో ఎన్నకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా గా సునీల్ మాట్లాడుతూ జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు పార్టీ సంస్థగతంగా బలోపేతం చేయడానికి కృషి చేయడంతో పాటు స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకి కృషి చేస్తా అన్నారు.

## కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలి




**మహాముత్తారం, జనవరి 10 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నతండా, లంబాడిపల్లి, శ్రీపాదకాలనీలను కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం తమ వినతిని స్వీకరించి, అన్ని అర్హతలు ఉన్న తమ తండాలను కలిపి తక్షణమే గ్రామపంచాయతీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట మాజీ ఉప సర్పంచులు తిరుపతి, సమ్మయ్య, గ్రామస్తులు కండెల శ్రీను, అర్జున్, రామ్ సందేశ్, ఉదయ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె
### -కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ, జనవరి 10 (నినాదం న్యూస్):** వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే వ్యాపారానికి వన్నె తీసుకొస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన విజయ టెక్స్ టైల్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్ల వస్త్రాలతో ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, చిలకమూడి విజయ్ కుమార్, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, రామినేని లక్ష్మీనారాయణ, చిలకమూడి రవి కిరణ్, సుంకరి బిక్షం, ధనుంజయ రావు, మల్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిబియ్యం వేడుకలు



**చింతపల్లి, జనవరి 10( నినాదం న్యూస్) :** మండలంలోని వింజమూరు గ్రామ పరిధిలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ అలివేలు మంగమ్మ, శ్రీ పద్మావతి అమ్మ వార్లకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని మహిళలు శుక్రవారం ఎంతో భక్తిశ్రద్ధలతో వడిబియ్యం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కావేటి యాదమ్మ పకీర,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# వడ్డెర్ల ఆత్మస్థైర్యం, ఐక్యతకు ఓబన్న జయంతి

- వీఆర్పీఎస్ ఆధ్వర్యంలో అవైర్నెస్
- ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్):** వడ్డెర్ల ఆత్మస్థైర్యం, ఐక్యతకు వడ్డె ఓబన్న జయంతి వేదికగా మారుతుందని, మన కమ్యునిటీ చరిత్ర ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం ఏర్పడుతుందని, ఓబన్న జయంతిని విజయవంతం చేయాలని వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంజి సంతోష్‌కు మార్, తమ్మిశెట్టి శివకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం వీఆర్పీఎస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వడ్డె ఓబన్న జయంతిని తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా వడ్డెర్లను చైతన్య పరిచే కార్యక్రమం నిర్వహించింది వీఆర్పీఎస్ అని తెలిపారు. ఓబన్న జయంతి నిర్వహించేది వడ్డెర్ల పోరాట పటిమను నేటి ప్రపంచానికి తెలియజేయడమే లక్ష్యంగా ముందుకు వెళు_న్నామన్నారు. ఓవన్న జయంతిని వడ్డెర సోదరులు ఎవరి గ్రామంలో వారు ఐక్యంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో వీఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు బత్తుల ఉపేంద్ర, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాలార్‌పూర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన దశరథ్ నాయక్



**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామపంచాయతీలో ( ఎస్‌పిఎల్ ) సాలార్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ... సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టోర్నమెంట్ నిర్వాహకులు విజయవంతంగా టోర్నమెంట్ను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, పంతు నాయక్, సాయిలు నాయకులు బాబా, జంగయ్య, కుమార్, నరేష్, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్):** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా 125 డివిజన్ గాజులరామారంలోని ఉషోదయ కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సోమిరెడ్డి నరసింహారెడ్డి, రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సతీష్, నాయుడు, చక్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం తోటల పెంపకంపై అవగాహన



**కొడంగల్, జనవరి 10 నినాదం న్యూస్):** ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు బొంరాస్ పేట్ మండలంలోని రైతులను ఆయిల్ ఫాం సాగుచేస్తున్న పొలాలు సందర్శించేందుకు మండల వ్యవసాయ అధికారిణి తులసి తీసుకెళ్లారు. నారాయణ పేట్ జిల్లా లోని మరికల్, జిన్నారం ప్రాంతాల్లో సాగుచేస్తున్న ఆయిల్ ఫాం తోటలను శుక్రవారం రైతులు సందర్శించారు. ఈసందర్భంగా అక్కడి రైతులు సాగుచేస్తున్న మొక్కల పెంకొలను చూపిస్తూ ఆయిల్ ఫాం తోటల పెంపకం, సాగువిధానం, లాభాలు తదితర అంశాలను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మండలం లోని తుంకిమెట్ల, నాందార్ పూర్, ఏర్పుమళ్ళ, ఈర్లపల్లి, బాపల్లి తాండ, రేగడి మైలారం రైతులు వారితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతి



**చేవెళ్ల, జనవరి10 (నినాదం న్యూస్):** అఖిల భారతీయ విద్యా ర్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల లోని వివిధ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నగర అధ్యక్షులు శ్రీశైలం శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏబీవీపీ అంటే కేవలం ఉద్యమాలు మాత్రమే కాదని యువతకు ఆదర్శం అని స్వామి వివేకానంద గారిని యువత స్ఫూర్తి తీసుకొని ముందుకు నడవాలి ఎందుకంటే దేశ భవిష్యతే యువత. అట్లాంటి యువత డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. విశ్వవిద్యాలయాల నుంచి మొదలుకుంటే ప్రాథమిక పాఠశాలల వరకు డ్రగ్స్ దందా విక్రయిస్తున్నారు. పట్నం నుంచి పల్లెలు, మారుమూల గ్రామాల వరకి డ్రగ్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. చివరికి చిన్న పిల్లలు తినే చాక్లెట్స్ లలో కూడా డ్రగ్స్ వాడుతూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతానన్న ప్రభుత్వం, ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదు. కానీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డ్రగ్స్ ఫ్రీ క్యాంపస్, డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం ఖేల్ కుంభ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చి యువత మరియు విద్యార్థులను శారీరకంగా మరియు మానసికంగా దృఢపరిచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఈనెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్, గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు నితీష్, శ్రీకాంత్, అరవింద్, కిషోర్, అనిల్, విజయ్, మల్లేష్, శ్రీకాంత్, హరీష్ ,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలి
- పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి



**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండల కేంద్రంలోని గత వారం రోజులుగా జరుగుతున్న మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి కీ.శే గూడూరు నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ట్రోఫీ విజేత బహుమతీ ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, సినీనటుడు ప్రభాస్ శ్రీను, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నర్సింహ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, నాయకులు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా విన్నర్ మొదటి బహుమతి కడ్తాల్ ఈగల్స్ కు రూ .30 లక్షలు116 లు రెండవ బహుమతి రన్నరప్ కడ్తాల్ స్మాషర్స్ రూ.20 లక్షలు116లు జట్లు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ శ్రీ చల్లా నరసింహా రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పూర్తి సహకార కర్త స్పాన్సర్ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా జరుగుతున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ విజయవంతంగా జరిగిందని, ఈ య్నెక్క టోర్నీ మా నాన్న కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్ధంగా నిర్వహించడం చాలా సంతోషంగాందన్నారు. క్రీడాకారులందరు బాగా ఆడారని అన్నారు. పలువురు క్రీడాకారులు తమ ప్రతిభలతో మెడల్స్ రాబట్టుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ను నిర్వహించిన యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. తనవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, ఇదే రీతిలో పోటీలను కొనసాగించాలని అన్నారు. టోర్నమెంట్ దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సేవాదళ్ అద్యక్షుడు లక్ష్మయ్య, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హేన్మ నాయక్, బిసి సంక్షేమ మండల అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్, బటర్ ఫ్లై సిటీ ఈడి రమేష్, బీసీ సంక్షేమ నాయకులు పాలాది ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కడ్తాల్ పట్టణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వడ్డే రాజు, నాయకులు జహంగీర్ అలి, సత్యం యాదవ్, జంగీర్ బాబా, యాదగిరి రెడ్డి, మంకీ శ్రీను, కదారి రమేష్, సిద్దిగారి దాసు, గణేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఆర్గనైజర్స్ సన్నీ అనీల్ గౌడ్, దేవేందర్ గౌడ్, మహేందర్ రెడ్డి, కేశని మహేష్, చెగురి మహేష్, సంతోష్ , మూడ రవి, ఇమ్రాన్ బాబా, అశోక్ రెడ్డి, కుకుట్ల మహేష్, హర్ష మరియు గ్రామ యువకులు, క్రీడాకారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కేఎం ప్రతాప్ ప్రత్యేకపూజలు





**కుత్బుల్లాపూర్, జనవరి 10 నినాదం న్యూస్):** వైకుంఠ ఏకాదశి వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను యువ నేస్తం ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భాగంగా శ్రీ వైకుంఠనాథుడైన అనంత పద్మనాభ స్వామినీ దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలను తెలియజేశారు.శ్రీ మహావిష్ణు ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరుకున్నానన్నారు. మహిళా మణులు చేసిన కోలాట నృత్యాలు, భక్తులను ఆకట్టుకున్నాయి. శ్రీ అనంత పద్మనాభ స్వామిని ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు విశేషంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో నార్ల కంటి శ్యాం కుర్మా, నక్క ప్రకాష్, ఠాకూర్ విజయేందర్ సింగ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్పి వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ఆర్డర్లకు పోస్టింగులివ్వండి




- ప్రజావాణిలో గ్రూపు 4 అభ్యర్థుల వినతి

**హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామకపు పత్రాలు ఇచ్చి 45రోజులు గడుస్తున్నా ఇంకా పోస్టింగ్‌లు ఇవ్వలేదంటూ టీఎంఆర్ఐఈఎస్ శాఖకు చెందిన 191మంది అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణిలో తమకు జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వాలంటూ ముఖ్యమంత్రిని వినతిపత్రం ద్వారా కోరారు. గత ఏడాది4 డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రూపు 4 అభ్యర్థులకు స్వయంగా నియామకపు పత్రాలు అందజేశారు. అయితే ఇప్పటి వరకు వారిని విధుల్లోకి తీసుకోకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్డర్ కాపీలు ఇచ్చి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో తామంతా ఒక నెల జీతం కోల్పోవడం జరిగిందని, టీఎంఆర్ఐఈఎస్ నుంచి రిక్రూట్ అయిన జూనియర్ అసిస్టెంట్స్‌ను విధుల్లోకి తీసుకోవాలని మైనారిటీ మంత్రికి విన్నవించారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సోసైటీ సంస్థ జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్-4లో 99 డిపార్ట్మెంట్స్ ఉండగా 98 శాఖలకు పోస్టింగ్స్ అండ్ ఆర్డర్లు ఇచ్చారని, కానీ టీఎంఆర్ఐఈఎస్ శాఖకు చెందిన అభ్యర్థులకు ఇంకా కౌన్సెలింగ్ నిర్వహించలేదని, దీంతో తమ పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకోగా ఎప్పుడు విధుల్లోకి తీసుకుంటామనేది స్పష్టం చేయలేకపోయారని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఈ శాఖలో 191 మంది అర్హత సాధించిన అభ్యర్థులున్నామని, ఆయా జిల్లాల వారీగా వీరికి త్వరగా కౌన్సెలింగ్ జరిపి పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయులు



- కోలా రవీందర్ ముదిరాజ్
- సూరారం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్):** స్వామి వివేకానంద163 వ జయంతి వేడుకల సందర్భంగా వివేకానంద జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు జావిద్, చంద్రశేఖర్ మల్లికార్జున్ పుణ్యవతి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కోల రవీందర్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు జావేద్, మల్లికార్జున్, పుణ్యవతి లు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శప్రాయం అన్నారు. వివేకానందు లాంటి యువత దేశానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, జీవిత లక్ష్యాలు నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వెంకట రావు, సత్యనారాయణ, హనుమంతరావు, రక్షణ, లావణ్య, పి.నాగరాజు, మహేష్, లక్ష్మణ్, సంపూర్ణ, కరుణ, రమణి, మాధవి, ఝాన్సీ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# తపస్ క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రంథాలయ చైర్మన్



**కొడంగల్, జనవరి 10 (నినాదం న్యూస్):** టిపియుఎస్ (తపస్) ఉపాధ్యాయ సంఘం ఆంగ్లనూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను శుక్రవారం బొంరాస్ పేట్ మండలం లోని విద్యావనరుల కేంద్రం ఆవరణలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి,ఎంఈఓ ఎన్.హరిలాల్ చేతుల మీద ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని,విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషిచేయాలనీ కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములు గౌడ్, ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి,బ్యాగరి రాములు, తపస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య,బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు ఎం.వెంకటేష్, బాకారం చంద్రశేఖర్, శ్రీప్రియ, భాను, లక్ష్మీ, సంతోష, అనూష, వందన, మహేష్,యుటిఎఫ్ సంఘం అధ్యక్షుడు గౌరారం గోపాల్, బాలరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పండుగకి ఊరికి వెళ్తున్నరా.. సమాచారం ఇవ్వండి

- ఎస్సై రవూఫ్ బొంరాస్ పేట్



**కొడంగల్, జనవరి 10 నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా బంధువుల ఊరికి వెళ్తున్న ఆయా గ్రామాల ప్రజలకు బొంరాస్ పేట్ ఎస్సై రవూఫ్ పలు సూచనలు,సలహాలు చేశారు.బొంరాస్ పేట్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు పండుగ సందర్భంగా వేరే ఊరికి వెళ్తున్న సమయంలో ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు తోపాటు పట్టపగలే దొంగతనాలు జరుగుతున్నాయనీ మన ఇంటిని దొంగల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. తమ దగ్గర ఉండే వెండి, బంగారు, వంటి ఆభరణాలు,నిల్వ ఉండే నగదు డబ్బులు లాకర్లలో ఉంచుకోవాలని సూచించారు.ఇంటిముందర వరండాలో ఉన్న లైట్లు ఆపేసి వెళ్ళడం వలన ఇంట్లో ఎవరూలేరనే కారణంతో దొంగలు పడే అవకాశం ఉంటుందని, లైట్ వేసిఉంచాలని సూచించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, లేదా కొత్త వ్యక్తులు ఎక్కువ సార్లు సంచరిస్తున్నట్లు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఇలా అయితే దొంగల భారిన పడకుండా ఉండే అవకాశం ఉందని, అనుకోని పరిస్థితుల్లో దొంగతనాలు జరిగిన కూడా దొంగలను గుర్తించడంలో తేలికగా ఉంటుందని చెప్పారు.

# మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన కరస్పాండెంట్ మల్లేష్ యాదవ్



**కొడంగల్, జనవరి 09(నినాదం న్యూస్):** మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని లాహోటి కాన్సెప్ట్ స్కూల్, చిల్ములమైలారం, బాపల్లి తాండాలలోని న్యూజనరేషన్ పాఠశాల లలో విద్యార్థుల తల్లులకు సంక్రాంతి ముగ్గులపోటీలు నిర్వహించారు.ముగ్గులపోటీలలో విజేతలుగా గెలుపొందిన మహిళలకు ప్రత్యేక బహుమతులు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈసందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని, ముగ్గుల యొక్క విశేషతను వివరించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో సందడి

- శివాలయంలో అన్నదానం చేసిన హుజురాబాద్ ఏసిపి దంపతులు
- అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవ అద్భుతం
- పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి ఏసిపి సిహెచ్ శ్రీనివాస్



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుండే ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో నిలబడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఆ భగవంతుడి ఆశీస్సులు పొందారు. ముక్కోటి ఏకాదశి పండగను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం తీరును చూసి ఏసిపి సేవాసమితి సభ్యులను అభినందించి వారిని సత్కరించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అలాంటి అన్నదానాన్ని ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని నిరుపేదలకు అందించడం అభినందించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా అన్నదానం చేయడం సంతోషంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వరగంటి రవి తోపాటు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తా

### -కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని శుక్రవారం కరీంనగర్లో లోని వారి నివాసంలో కలిసి హుజురాబాద్ నియోజకవర్గం కి ఈజీఎస్ నిధుల కింద కేటాయించిన పనులు కాకుండా మరికొన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బిజెపి జమ్మికుంట మండలాధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు కోరినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. వారి అభ్యర్థన పై స్పందించిన కేంద్ర మంత్రి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించాలని అదేవిధంగా స్థానిక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించినట్లు వారు తెలిపారు. స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ముందుకు వెళితేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందే అవకాశం ఉంటుందని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకొని వెళ్లాలని మంత్రి సూచించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో జమ్మికుంట

- అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యం
- ఇంతే ఉత్సాహంతో ముందుకు కొనసాగాలి
- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను ల వసూలు లో రాష్ట్ర స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి వరుస సాధించినందుకు మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. నల్ల బిల్లు వసులు లో స్టేట్ లో మూడో స్థానం, భువన్ లో వంద శాతం పూర్తి చేసుకొని నాలుగో స్థానములో నిలిచాము. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. ఇది అందరి సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఇదే ఉత్సాహంతో సిబ్బంది రాబోయే మార్చి నెల చివరి వరకు వంద శాతం వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో జమ్మికుంట పేరును మొదటి వరుసలో ఉంచాలని ఆయన సూచించారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం

### -ఉదయం నుండే బారులు తీరిన భక్తులు



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శేషం రామాచార్యులు, వంశీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో గరుడ వాహనంపై సీతారాములను అధిరోహింపజేసి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తుల కోసం ఉత్తర ద్వారం వద్ద దర్శనం ఏర్పాటు చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.తెల్లవారుజామున నుండి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు భారీగా క్యూ లైన్ లలో బారులు తీరారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం, రామాలయంలో వైకుంఠ ద్వార దర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ఈ ఆలయాల్లో భక్తులు భారీ ఎత్తున స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి నీ దర్శించుకున్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మక్కా జితేందర్ గుప్తా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. రామాలయంలో భక్తుల దర్శనం కోసం ఉత్తరద్వారా దర్శనం ఏర్పాటు చేశారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలలో చల్ల హరి శంకర్

**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాంనగర్‌లోని శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి మరియు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దివ్య క్షేత్రంలో జరిగిన పల్లకీ సేవలో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మికతలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి పర్వదినం మన సంప్రదాయాన్ని, ధార్మికతను ప్రపంచానికి తెలియజేసే అద్భుత సందర్భమని చెప్పారు.భక్తులతో కూడిన వేడుకలు భక్తి భరితంగా జరిగాయి. స్వామివారి ఆశీర్వాదం అందుకోవడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూసేకరణవల్లే రైల్వే లేన్ నిర్మాణ పనుల్లో జాప్యం

- రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణను వేగవంతం చేయాలని కోరుతున్నా
- మార్చి నాటికి అందుబాటులోకి ఆధునాతన కరీంనగర్ రైల్వే స్టేషన్
- రూ.60 కోట్లతో అతి త్వరలో కొత్తపల్లి స్టేషన్ నిర్మాణం పూర్తి
- 3 నెలల్లో ఉప్పల్ ఆర్వోబీని అందుబాటులోకి తెస్తాం
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** రాష్ట్రంలో చేపట్టిన రైల్వే లేన్ నిర్మాణ పనులు జాప్యం కావడానికి ప్రధాన కారణం భూసేకరణ సమస్యేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఆశించిన స్థాయిలో సహకరించడం లేదన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ భూసేకరణ సమస్య పరిష్కారం కాకపోవడంతో చాలా చోట్ల రైల్వే లేన్, ఆర్వోబీల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందన్నారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే నిర్మాణ పనులను 2027 నాటికి పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అట్లాగే వచ్చే మార్చి నాటికి కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తవుతాయని తెలిపారు. 60 కోట్లతో చేపట్టిన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు వేగంగా కొనసాగు తున్నాయన్నారు. జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణం అనేక కారణాలవల్ల జాప్యం జరిగిందన్నారు. రాబోయే 3 నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్ రైల్వే స్టేషన్, కొత్తపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించారు. పనుల కొనసాగుతున్న తీరును పరిశీలించారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీని సందర్శించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై ఈరోజు సంబంధిత అధికారులతో సమీక్షించాను. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ను, తీగలగుట్టపల్లి ఆర్వోబీ, కొత్తపల్లి స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నా. పనులను స్పీడప్ చేయాలని కోరిన. అట్లాగే కరీంనగర్ రైల్వే స్టేషన్, తీగలగుట్టపల్లి ఆర్వోబీ, కొత్తపల్లి స్టేషన్ ను విజిట్ చేయడం జరిగింది. మీకు తెలుసు. 'అమృత్ భారత్' పథకంలో భాగంగా ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీవ గారు దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఏకకాలంలో 1350 రైల్వే స్టేషన్లను ఆధునీకరించి ఆదర్శ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇదొక చరిత్ర. ప్రపంచంలోనే ఒకేసారి ఇన్ని స్టేషన్లను ఆధునీకరిస్తున్న చరిత్ర ఏ దేశానికి లేదు. మన రాష్ట్రం విషయానికొస్తే 40 స్టేషన్లను డెవలెప్ చేస్తున్నం. ఆ జాబితాలో మన కరీంనగర్ రైల్వే స్టేషన్ ఎంపికైంది. 2023 ఆగస్టులో అభివృద్ధి పనులు స్టార్ట్ చేసినం. మొత్తం 44 కోట్ల 16 లక్షల రూపాయల వ్యయం అంచనా వ్యయంతో పనులు చేపట్టినం. సరిగ్గా 6 నెలల క్రితం వరకు కరీంనగర్ రైల్వే స్టేషన్ ఎట్లుండేదో మీకు తెలుసు. ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కూడా లేకుండే. కానీ మోదీగారి విజన్ పుణ్యమా? అని ఊహించని విధంగా కరీంనగర్ స్టేషన్ అభివృద్ధి అవుతోంది. రైల్వే స్టేషన్ భవనాన్ని అప్ గ్రేడ్ చేస్తున్నం. సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నం. ఎస్కలేటర్, లిఫ్ట్ పనులు చకచకా కొనసాగుతున్నాయి. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, కొత్త ప్లాట్‌ఫారాలు పనులు ఇప్పటికే పూర్తయినయ్. రోడ్డు అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్‌లు, టాయిలెట్ గదుల పునర్నిర్మిస్తున్నం. జెట్ స్పీడ్ తో శరవేగంగా పనులు కొనసాగుతున్నయ్. ముందుగా అనుకున్నట్లుగానే ఈ ఏడాది(2025) మార్చి 31నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేసి కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ఆదర్శ స్టేషన్ గా అందుబాటులోకి తీసుకురాబోతున్నం.

## న్యూ మిలీనియం స్కూల్స్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు





- సాంప్రదాయాలు సంస్కృతికి ప్రతీకగా పండగలు.
- పాఠశాల ఛైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని మా మిలీనియం స్కూల్స్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత ఉత్సాహంగా అట్టహాసంగా నిర్వహించారు. మిలీనియం స్కూల్స్ ఛైర్మన్ మూసి పట్ల తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత కొలహాలంగా విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పండగ ఏదైనా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా న్యూ మిలీనియం స్కూల్స్ తన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను నేర్పుతూ తన ప్రత్యేకతను చాటుకోవడంలో న్యూ మిలీనియం స్కూల్స్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంబరాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు.సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన రంగోలీ పోటీలు, ఆటలు, సంక్రాంతి వంటకాల ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణలు గా నిలిచాయి. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, పండుగ శోభను మరింతగా పెంచారు.ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, సంస్కృతీ పరమైన ఈ విధమైన వేడుకలు విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధిని కలిగిస్తాయి. అందరూ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆశిస్తున్నాం" అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంక్రాంతి సంబరాలు పాఠశాలలో అందరికీ చిరస్మరణీయంగా నిలిచాయి.ఈ కార్యక్రమం లో ఛైర్మన్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్స్ లావణ్య, మహేశ్వరి, శారదా, మిన్హాజ్, కిరణ్, సతీష్, శివకుమార్, అజర్, దివ్య, శ్రీలత, స్వప్న, మానస, రవళి పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో సందడి





- శివాలయంలో అన్నదానం చేసిన హుజురాబాద్ ఏసిపి దంపతులు
- అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవ అద్భుతం
- పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుండే ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో నిలబడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఆ భగవంతుడి ఆశీస్సులు పొందారు.

**శివాలయంలో అన్నదానం చేసిన ఏసీపి దంపతులు.**

ముక్కోటి ఏకాదశి పండగను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం తీరును చూసి ఏసిపి సేవాసమితి సభ్యులను అభినందించి వారిని సత్కరించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అలాంటి అన్నదానాన్ని ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని నిరుపేదలకు అందించడం అభినందించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా అన్నదానం చేయడం సంతోషంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వరగంటి రవి తోపాటు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం రైతులను నిండా ముంచింది



**వెల్గటూర్,జనవరి10(నినాదం న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని,రైతుల బాగు కోసం ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ నిరంతరం కృషి చేస్తున్నారని, రైతుల పక్షపాతి అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రం లోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,ఏఎంసీ ఛైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ నుండి రైతులకు నీళ్లను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.రైతులను మోసం చేయడంలో గత ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందన్నారు.గతంలో రంగదాముని పల్లెకు నీళ్లు పోవాలంటే టాటా ఏసీలు మాట్లాడుకుని క్యాంప్ ఆఫీసుల చుట్టూ తిరిగిన పనులు జరిగేవి కాలేని దుస్థితి ... గత ప్రభుత్వం రంగాధముని పల్లె కెనాల్ బైపాస్ కి 7 కోట్ల రూపాయలు ,300 కోట్ల రూపాయల ఎస్టిమేషన్ తో రిజర్వాయర్ కట్టిస్తామని చెప్పి రెండిటికి కార్యరూపం తెని ప్రతిపక్ష ప్రభుత్వం ఈ ప్రాంత రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా రైతులకు నీళ్లను విడుదల చేయడం ఎంతో హర్షనియంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి, గూడా రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి ,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, సింగటి వెంకటస్వామి , కుస లక్ష్మణ్ , నల్ల తిరుపతి , రాపాక రాయకోటయ్య , ఎనగందుల నరేష్ , వెలగందుల సంతోష్, మేడి మల్లేశం, ఇంజూపూరి రాకేష్ , కోదురుపాక సాయి, దాసరి రాజశేఖర్ , రఘువరన్, పోలు అనిల్, సంజీవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



**వెల్గటూర్,జనవరి10(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని,పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని వెల్గటూర్ మండల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక అన్నారు. ఉమ్మడి మండలంలోని 39 ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాడి గోపిక జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులు కృషి కోసం పనిచేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను, వాటి అభివృద్ధిని విస్మరించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వంట పాత్రలను పంపిణీ చేయడం హర్షనియంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్, సూపరింటెంట్ సూర్యారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, చంద్రకళ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి , మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్ ,మాజీ ఉప సర్పంచ్ గుండాడి సందీప్ రెడ్డి, సింగటి వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్ , బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ గౌడ్ , కుస లక్ష్మణ్, ఇంజపూరి రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ చట్టానికి కృషి చేస్తా

### -ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 10 (నినాదం న్యూస్ ):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా వివిధ పాఠశాలలా యాజమాన్యాలను పట్టబద్రులను కలసి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు.జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తా, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు.పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.

## వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** అల్ఫోర్స్ టైనీ టాట్స్లో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగాయి. అందులో ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి తండ్రి అయిన మల్లారెడ్డి వచ్చారు. సంక్రాంతి సంబరం ఎలా ఉంటుంది పల్లెటూరి వాతావరణం, పొలం, ఎడ్లబండి, నాట్లు వేయం, రైతులు, పిండివంటలు చేయడం, గాలిపటాలు, భోగిమంటలు వేసి చుట్టూ పిల్లందరు నృత్యం చేస్తూ సందడి చేసారు. భోగిపండ్లు పిల్లల తలపై పోసి ఆశీర్వదించారు..హరిదాసులు, సోదమ్మలు, జంగమదేవరలు, పిట్టలదొర, గంగిరెద్దులు, శాస్త్రీయ నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నాయి. మల్లారెడ్డి మట్లాడుతూ, తెలుగుదనం ఉట్టిపడిందంటూ పిల్లలను అభినందించారు.



# గుప్పెడు పిస్తా పప్పును తింటే లాభాలు ఎన్నో..

మన ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో నట్స్ కూడా ఒకటి. నట్స్‌లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో పిస్తా పప్పు కూడా ఒకటి. పిస్తాపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పిస్తా పప్పు ముఖ్య పాత్ర పోషిస్తాయి. రోజూ గుప్పెడు పిస్తా పప్పును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. పోషకాహారం విషయానికి వస్తే పిస్తా పప్పును రోజూ తినాల్సిందే అని అంటున్నారు. పిస్తాపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్ల పిస్తాపప్పును రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు.

**కొలెస్ట్రాల్ తగ్గుతుంది..**

పిస్తాపప్పును తినడం వల్ల ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి. వీటిల్లో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. అందువల్ల పిస్తాపప్పును తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరానికి విటమిన్ ఇ లభిస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా రక్షిస్తుంది. పిస్తాపప్పును తినడం వల్ల శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో హైబీపీ నియంత్రణలోకి వస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**బరువు తగ్గుతారు..**

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ పిస్తాపప్పును తింటే ప్రయోజనం ఉంటుందని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. పిస్తాపప్పులో ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి. అందువల్ల ఈ పప్పును తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక అధిక బరువు ఉన్నవారు పిస్తాపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ పప్పును తింటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. పిస్తాపప్పులో ఉండే ఫైబర్ షుగర్‌ను తగ్గించేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు రోజూ పిస్తాపప్పు తింటే మేలు జరుగుతుంది.


**జీర్ణ సమస్యలకు చెక్..**

పిస్తాపప్పులో ఉండే ఫైబర్ ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అందువల్ల ఈ పప్పును తింటే జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పిస్తాపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వాపులను నయం చేస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. పిస్తాపప్పును తింటే కంటి ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. తరచూ పిస్తాపప్పులను తినడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇలా రోజూ గుప్పెడు పిస్తా పప్పులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



అవని

## మీ చర్మం కాంతివంతంగా మారాలంటే..
# ఈ ఆహారాలను రోజూ తినండి..!





మన చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు అనేక పోషకాలు అవసరం అవుతాయి. వాటిల్లో కొల్లాజెన్ కూడా ఒకటి. చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు ఇది ఎంతగానో సహాయ పడుతుంది. కొల్లాజెన్ అనేది ఒక ప్రోటీన్. ఇది చర్మాన్ని రక్షించడంతోపాటు కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కణజాలాన్ని సైతం రక్షిస్తుంది. అయితే కొల్లాజెన్ అనేది మన శరీరంలో తయారవుతుంది. అందుకు గాను పలు ఆహారాలను తినాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారాలను తినడం వల్ల మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉండడమే కాదు, కీళ్లు కూడా దృఢంగా మారుతాయి. అయితే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నిమ్మజాతికి చెందిన పండ్లు..**

నిమ్మజాతికి చెందిన పండ్లను అధికంగా తినడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. సిట్రస్ పండ్లను తింటుంటే మనకు విటమిన్ సి లభిస్తుంది. ముఖ్యంగా నారింజ, నిమ్మ పండ్లను తినాలి. వీటిల్లో ఉండే విటమిన్ సి కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ప్రోలిన్‌ను హైడ్రాక్సిప్రోలిన్‌గా మారుస్తుంది. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. టమాటాల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయం చేస్తుంది. దీంతోపాటు సూర్యుని నుంచి వచ్చే అల్ట్రా వయొలెట్ కిరణాల నుంచి చర్మాన్ని సంరక్షిస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. చర్మం సాగే గుణాన్ని కలిగి ఉంటుంది. చర్మం మృదువుగా మారుతుంది.


**వెల్లుల్లి..**

వెల్లుల్లిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో కణజాలానికి మరమ్మత్తు జరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే బెర్రీ పండ్లను తినడం వల్ల కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. అదేవిధంగా చేపలు, సముద్రపు ఆహారాన్ని కూడా తరచూ తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. దీంతోపాటు గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**కోడిగుడ్డు..**

కోడిగుడ్డును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కోడిగుడ్డు తెల్లని సొనలో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదం చేస్తాయి. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. అలాగే ఆకుకూరలను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఆకుకూరలను తినాలి. ముఖ్యంగా పాలకూరను తరచూ తింటుండాలి. ఇది కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉండి మృదువుగా మారుతుంది. పలు రకాల నట్స్, సీడ్స్‌ను తినడం వల్ల కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. బాదంపప్పు, వాల్ నట్స్, పొద్దు తిరుగుడు విత్తనాలను తరచూ తింటుండాలి. వీటిల్లో జింక్, కాపర్, మన శరీరానికి అవసరం అయ్యే మినరల్స్ ఉంటాయి. ఇవి కొల్లాజెన్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# జీవితంలో మీకు గుండె పోటు రావొద్దంటే ఇలా చేయండి..!



ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గుండె పోటు వచ్చేది. కానీ ఇప్పుడు చాలా చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రస్తుతం గుండె పోటు అనేది కామన్ అయిపోయింది. అయితే ఇది చాప కింద నీరులా విస్తరిస్తుండడంతో ప్రతి ఒక్కరు తమ గుండె ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. కచ్చితంగా గుండె ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే గుండె పోటు బారిన పడతారు. అయితే కొన్ని రకాల సూచనలు పాటిస్తే గుండె పోటు రాకుండా ఉండవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా ముందుగానే నియంత్రించవచ్చు. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొలెస్ట్రాల్ స్థాయిలు..**

మీ శరీరంలో కొవ్వు స్థాయిలు ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ 130 మిల్లీగ్రాముల కన్నా తక్కువ ఉండేలా చూసుకోండి. లేదంటే రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో బీపీ పెరిగి హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంటుంది. కనుక శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌పై దృష్టి పెట్టాలి. కొలెస్ట్రాల్ లెవల్స్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అదేవిధంగా మీరు తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలు లేకుండా జాగ్రత్త పడండి. నూనె పదార్థాలను అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా పేరుకుపోతుంది. ఇది హార్ట్ ఎటాక్‌ను కలగజేస్తుంది. కనుక నూనె పదార్థాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**ధూమపానం, మద్యపానం..**


ధూమ పానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం. ఈ రెండింటి వల్ల కూడా చాలా మందికి గుండె పోటు వస్తుంది. కనుక ఈ రెండు అలవాట్లకు దూరంగా ఉండాలి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. అదేవిధంగా ప్రస్తుతం చాలా మంది నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అనుక్షణం ఏదో ఒక రకంగా ఆందోళన చెందుతున్నారు. కానీ వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటే హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కనుక వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి.

ఇందుకు గాను మీకు ఇష్టమైన సంగీతం వినడం, పుస్తకాలను చదవడం చేయాలి. లేదా రోజూ ప్రకృతిలో కాసేపు గడిపితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.





NINADAM
MARKET



# డిసెంబర్‌లో మ్యూచువల్ ఫండ్ కొత్త రికార్డ్..

- **ఎన్ని వేల కోట్ల ఫండ్స్ వచ్చాయో తెలుసా**





మ్యూచువల్ ఫండ్ రికార్డ్ సృష్టిస్తోంది. ఒక విధంగా చూస్తే మ్యూచువల్ ఫండ్స్ పట్ల ప్రజల్లో ఆసక్తి పెరిగినట్లు కనిపిస్తోంది. ఈ ఫండ్స్ ఇప్పుడు పెట్టుబడిదారుల మొదటి ఆప్షన్‌గా మారాయి. అలాగే, డిసెంబర్ నెలలో మ్యూచువల్ ఫండ్ ఫోలియోలు కూడా రికార్డు సృష్టించాయి..

నెలవారీ మ్యూచువల్ ఫండ్ మొదటిసారిగా ఒక నెలలో 26 వేల కోట్ల రూపాయలను దాటింది. ఇది డిసెంబర్‌లో 26,459 కోట్ల రూపాయలకు పెరిగింది. నవంబర్‌లో ఈ సంఖ్య రూ. 25,320 కోట్లు కాగా, మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు పెట్టుబడిదారుల మొదటి ఆప్షన్‌గా మారాయి. అలాగే, డిసెంబర్ నెలలో మ్యూచువల్ ఫండ్ ఫోలియోలు కూడా రికార్డు సృష్టించాయి. ఈ నెలలో మొత్తం 22,50,03,545 ఫోలియోలు వచ్చాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా గురువారం తాజా డేటాను విడుదల చేసింది. రిటైల్ మ్యూచువల్ ఫండ్ ఫోలియోల గురించి మాట్లాడినట్లయితే (హైబ్రిడ్ ం సొల్యూషన్ ఓరియెంటెడ్ స్కీమ్) ఫోలియోలు డిసెంబర్‌లో ఆల్-టైమ్ హైలో ఉన్నాయి. నవంబర్‌లో 17,54,84,468 ఫోలియోలు ఉండగా, డిసెంబర్‌లో 17,89,93,911 ఫోలియోలకు పెరిగింది. రిటైల్ (ఈక్విటీ ం హైబ్రిడ్ ం సొల్యూషన్ ఓరియెంటెడ్ స్కీమ్)లో డిసెంబర్‌లో రూ. 39,91,313 కోట్లు, నవంబర్ 2024లో రూ. 39,70,220 కోట్లు పెట్టుబడి పెట్టారు.

**డిసెంబర్‌లో బాగా పెరిగిన సిప్:**

డిసెంబర్ 2024లో 4 లక్షల 80 వేల కొత్త లు ప్రారంభమయ్యాయి. దీంతో మ్యూచువల్ ఫండ్స్ పట్ల ప్రజల్లో ఆసక్తి పెరిగినట్లు కనిపిస్తోంది. డిసెంబర్ నెలలో మొత్తం ల వివరాలు పరిశీలిస్తే.. ఇది 54,27,201 కాగా, నవంబర్‌లో 49,46,408లు ఉన్నాయి. డిసెంబర్‌లో రూ. 13.63 లక్షల కోట్లు కాగా, నవంబర్‌లో రూ. 13.54 లక్షల కోట్లుగా ఉంది. ఖాతాల గురించి.. డిసెంబర్‌లో మొత్తం 10,32,02,796 ఖాతాలు ఉండగా, నవంబర్‌లో 10,22,66,590 ఖాతాలు ఉన్నాయి. డిసెంబర్‌లో రూ. 69,32,959.05 కోట్లు కాగా, నవంబర్ 2024లో, 68,04,913.46 కోట్లుగా ఉంది.

**మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ఎందుకు పెరిగింది?**

గత మూడు-నాలుగు నెలల్లో స్టాక్ మార్కెట్‌లో చాలా అనిశ్చితి ఉంది. విదేశీ పెట్టుబడిదారులు కూడా స్టాక్ మార్కెట్ నుండి తమ డబ్బును ఉపసంహరించుకున్నారు. అటువంటి పరిస్థితిలో మ్యూచువల్ ఫండ్స్‌పై ప్రజలకు నమ్మకం పెరిగింది. దీని కారణంగా డిసెంబర్‌లో సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో రికార్డు స్థాయిలో రూ.26,459.49 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఏప్రిల్ 2019 తర్వాత తొలిసారిగా స్మాల్ అండ్ మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.9,761 కోట్లు పెట్టుబడి పెట్టారు. అలాగే సంవత్సరానికి %ూశ్రూ% 50.2 శాతం వృద్ధి పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**మ్యూచువల్ ఫండ్స్‌లో తదుపరి ఏమిటి?**

మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసి భవిష్యత్తులో కూడా కొనసాగిస్తున్నట్లయితే, పెట్టుబడికి ఇది ఉత్తమ ఎంపిక. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనుండగా, ఆయన సుంకాలను పెంచే అవకాశం ఉన్నందున స్టాక్ మార్కెట్‌లో మరింత హెచ్చు తగ్గులు ఉండవచ్చు. దీని కారణంగా రానున్న రోజుల్లో స్టాక్ మార్కెట్ పెద్ద పతనం కావచ్చు. మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటే మీకు చాలా తక్కువ రిస్క్ ఉంటుంది.

## హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ జీసీసీ!





ఔషధ రంగ దిగ్గజం ఎలీ లిల్లీ అండ్ కంపెనీ.. హైదరాబాద్‌లో ఓ నూతన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను తెచ్చే యోచనలో ఉన్నది. ఈ మేరకు గురువారం ఇక్కడ ప్రకటించింది. 1,000-1,500 మేర అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులనూ నియమించుకోవాలని చూస్తున్నది. కాగా, లిల్లీ క్యాపబిలిటీ సెంటర్ ఇండియా (ఎల్‌సీసీఐ) హైదరాబాద్‌గా ఈ జీసీసీని పిలుస్తామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్స్ డెలివరీకి ఆరంభంలో ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లపై దృష్టి పెడుతామని, దీంతో ప్రపంచవ్యాప్తంగా లిల్లీ సామర్థ్యాలను విస్తరిస్తామని ఓ ప్రకటనలో సంస్థ వెల్లడించింది. ఎలీ లిల్లీ నిర్ణయం.. హైదరాబాద్ ప్రతిష్ఠను మరింత పెంచగలదని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# కొండలా పేరుకుపోతున్న నాన్ క్లెయిమ్ సొమ్ము.. ఎల్ఐసీదే పెద్ద వాటా





భారతదేశంలో మధ్యతరగతి ప్రజల సంఖ్య సాధారణంగానే ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి వారికి ఆర్థిక అత్యవసర సమయంలో భరోసా ఉండడంతో పాటు కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబం వీధిన పడకుండా కొన్ని జీవిత బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇలాంటి బీమా సంస్థల్లో అన్‌క్లెయిమ్‌డ్ సొమ్ము కొండలా పేరుకుపోయింది. ఈ మేరకు ఐఆర్‌డీఏఐ ఇటీవల ఓ నివేదిక వెల్లడైంది. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఈ మొత్తం రూ. 22,237 కోట్లుగా ఉంది. గ్లోబల్ డేటా విశ్లేషణ ప్రకారం 2018-19 నుంచి 2022-23 వరకు ఎల్ఐసీ వాటా 90 శాతానికి పైగా ఉంది. మార్చి 31, 2024 నాటికి, భారతీయ జీవిత బీమా రంగం రూ. 20,062 కోట్ల నాన్-క్లెయిమ్ మొత్తాన్ని కలిగి ఉందని వెల్లడైంది. నాన్-క్లెయిమ్ మొత్తం అంటే బీమా పాలసీ మెచ్యూర్ అయిన తర్వాత కూడా పాలసీదారు లేదా వారి కుటుంబం తీసుకోని మొత్తం అని అర్థం. ఐఆర్‌డీఏఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ లేదా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఇతర ఛానెల్‌ల కంటే ఏజెంట్ల ద్వారా విక్రయించే పాలసీలు ఎక్కువ క్లెయిమ్ చేయని మొత్తాన్ని కలిగి ఉన్నాయని 2024 విశ్లేషణలో పేర్కొన్నారు. గ్లోబల్ డేటా అనాలిసిస్ ప్రకారం 2018-19 నుంచి 2022-23 వరకు ఎల్ఐసీ మొత్తం నాన్-క్లెయిమ్ మొత్తంలో 90 శాతానికి పైగా ఉంది. ఎల్ఐసీ 64.02 శాతం మార్కెట్ వాటాతో భారతీయ జీవిత బీమా రంగంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఐఆర్‌డీఏఐ ఫిబ్రవరి 16, 2024న క్లెయిమ్ చేయని మొత్తాలపై మాస్టర్ సర్క్యులర్‌కు మార్పులు చేసింది అన్‌క్లెయిమ్ చేయని మొత్తానికి సంబంధించిన నిర్వచనం, దాని పంపిణీకి సంబంధించిన విధానాలను స్పష్టం చేసింది. పాలసీదారులు తమ పాలసీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, డబ్బు చిక్కుకోకుండా ఉండేందుకు దానిని వారి కుటుంబ సభ్యులతో పంచుకోవాలని సూచించారు. ఐఆర్‌డీఏఐ వెబ్‌సైట్ లేదా బీమా కంపెనీని సందర్శించడం ద్వారా లేదా వారి హెల్ప్‌లైన్ నుంచి బీమా పాలసీ సమాచారాన్ని పొందవచ్చు. మీ పాలసీకి సంబంధించిన ఏదైనా మొత్తం నిలిచిపోతే వెంటనే మీ బీమా కంపెనీని సంప్రదించాల్సి ఉంటుంది. అలాగే సరైన పత్రాలను అందించడం ద్వారా మీ క్లెయిమ్‌ను సమర్పించాలని నిపుణులు చెబుతున్నారు.

# నిండా ముంచిన పాత నాణేల విక్రయం..

## క్షణాల్లో రూ.58 లక్షలు పోగొట్టుకున్నాడు!



టెక్నాలజీ పెరిగిపోయింది.. మోసాలు కూడా అంతే పెరిగిపోయాయి. సైబర్ నేరగాళ్లు రకరకాల మోసాలకు పాల్పడుతున్నారు. అధికారులుగానో, పోలీసులుగానో ఇలా ఒక్కటేమిటో ఎన్నో రకాలుగా నటిస్తూ ఎంతో మందిని మోసాలకు గురి చేస్తున్నారు. తాజాగా ఓ వ్యక్తి పాత నాణేల విక్రయానికి ప్రయత్నించి ఏకంగా రూ.58 లక్షలు పోగొట్టుకున్నాడు.. పూర్తి వివరాలు ఏంటో చూద్దాం.. భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ముఖ్యంగా కాలానుగుణంగా మోసగాళ్లు వివిధ మోసాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుత కాలంలో ఇంటి నుంచి పని చేయడం, స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టడం, తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు ఆర్జించడం వంటివి ప్రచారంలో ఉండి వారి పేర్లతో మోసాలు జరుగుతున్నాయి. ఆ విధంగా పాత నాణేలను విక్రయించేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి మోసంలో పడి సుమారు రూ.58 లక్షలు పోగొట్టుకున్న షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మోసం ఎలా జరిగింది. బాధితుడు డబ్బును ఎలా పోగొట్టుకున్నాడు అనే విషయాలను తెలుసుకుందాం.

**పాత నాణేల విక్రయ స్కామ్:**

మంగళూరుకు చెందిన ఓ వ్యక్తి కొద్దిరోజుల క్రితం ఫేస్‌బుక్ ఉపయోగిస్తున్నాడు. అప్పుడు అతను పాత నాణేలను అధిక ధరకు అమ్మవచ్చు అనే ప్రకటన చూశాడు. అది చూసిన ఆ వ్యక్తి ఆ ప్రకటనలో ఇచ్చిన వాట్సాప్ నంబర్‌ను సంప్రదించి మాట్లాడాడు. అప్పుడు తన వద్ద ఉన్న 15 పాత నాణేలను విక్రయించాలనుకున్నట్లు తెలిపాడు. అప్పుడు ఎదురుగా మాట్లాడిన వ్యక్తి నాణేలను విక్రయించాలంటే ముందుగా రూ.750 చెల్లించాలని చెప్పాడు. డబ్బు చెల్లిస్తేనే నాణేలను అమ్మవచ్చని భావించి ఆ వ్యక్తి డబ్బులు పంపించాడు. ఆ తర్వాత జీఎస్టీతో సహా పన్నులు చెల్లించాలని చెప్పి డబ్బులు పంపాలని కోరాడు. దీని ప్రకారం బాధితుడు సుమారు రూ.లక్ష నగదును పంపించాడు. ఇంతలో వ్యక్తిని సంప్రదించిన వ్యక్తి అతను సైబర్ క్రైమ్ యూనిట్ నుండి మాట్లాడుతున్నానని, అతనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. రూ.12.55 లక్షలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందన్నారు. బాధితురాలు భయపడి వారు చెప్పిన మొత్తాన్ని పంపించింది. ఆ తర్వాత మరో రూ.9 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని ముఠా తెలిపింది. ఇలా కొద్దికొద్దిగా రూ.58.26 వరకు ముఠా దోపిడీ చేసింది. పుండ్యాల్ చేతిలో మోసపోయానని గ్రహించిన వ్యక్తి సైబర్ క్రైమ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఫిర్యాదు చేశాడు.

### భక్తులతో కిటకిటలాడిన

## లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం

**-ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇచ్చిన లక్ష్మీ నారాయణ స్వామి**



**మంథని టౌన్ జనవరి 10 (నినాదం న్యూస్)** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకు ని పునీతులయ్యారు. అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజునస్వామివారినిదర్శించుకుంటే అంతా శుభం జరుగుతుంది అని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం నెలకొంది. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉత్తర ద్వారం వద్ద స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. పుష్య మాసము శుక్ర పక్షము సందర్భంగా నెలరోజులపాటు శ్రీ లక్ష్మీ నారాయణస్వామిఆలయంలోభజనకార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని గోదావరి నది తీరంలో భక్తులు పుణ్య స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ కోదండ రామాలయం, శ్రీ బాల సరస్వతి, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ హనుమాన్ దేవాలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**-భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు**



**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపా లస్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుండి ఉ త్తర ద్వారా దర్శనం దర్శించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మమ్మల్ని చల్లంగా చూడాలని మా కోరికలునెరవేరాలనిభగవంతుని వేడుకున్నా రు. పెద్దపల్లి గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి పు ష్పలతఅన్న య్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు వైకుంఠ ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి పర్వదినం భక్తులకు ఎంతో ప్ర త్యేకమైనది అని ,ఈ పవిత్ర రోజున స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమైనది అని అ న్నారు. అలాగే ప్రజల సంక్షేమం,శాంతి, సుఖసంతో షాలు కలగాలని స్వామివారిని ప్రార్థించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తు లు పాల్గొని వైకుంఠ ద్వార దర్శన భాగ్యాన్ని పొం దారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి దేవాల యంలో భక్తులకు వేద బ్రాహ్మణులు శ్రావణ్ కుమా ర్ , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదము లు అందించారు.

## బాలికల కళాశాలలో ఘనంగా రంగవల్లుల పోటీలు



**మంథని టౌన్ జనవరి 10 (నినాదం న్యూస్):** సంక్రాంతి పండగను పురస్కరించుకుని మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. శనివారం నుండి కళాశాలకు సంక్రాంతి పండగ సెలవులు ఉండటంతో ముందస్తుగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో పలు రంగులతో వివిధ అకృతుల్లో వేసిన రంగవల్లులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతులు పాడి పెంపకం పై దృష్టి సారించాలి

**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు**



**సుల్తానాబాద్ , జనవరి 10(నినాదం న్యూస్):** రైతులు వ్యవసాయంతో పాటుపాడి పశువుల పెం పకం పై దృష్టి సారించాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు సూచించారు. శుక్ర వారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబా ద్ ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసి న ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్ రావు ప్రారం భించారు. గ్రామంలోని రైతులు చెందిన 140 పశు వులను పరీక్షించిన పశు వైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన మందులను రైతులకు ఉచితం గా పంపిణీ చేశారు. పాల డైరీ కేంద్రానికి అత్యధిక పాలు సరఫరా చేసిన రైతులకు కరీంనగర్ పశు గ ణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అం దజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల శ్రీనివాస్, బొజ్జ మల్లయ్య, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మ నోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, పాల డైరీ అధ్యక్షులు సు ధాకర్ రావు,గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మ ల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, మీసాల తిరుపతి, శ్రీ కాంత్ సత్యం, కార్గిల్ కంపెనీ ప్రతినిధులు, ఇంటా స్ కంపెనీ ప్రతినిధులు ,పాల ఉత్పత్తి రైతులు పా ల్గొన్నారు.

## గుండెపోటుతో యువ కార్మికుని మృతి



**8 ఇంక్లైన్ కాలనీ, జనవరి 10, నినాదం న్యూస్.:** ఆర్జీ1 పరిధిలోని జీడీకే టూ ఇంక్లైన్ గనిలో 8వ కాలనీ కి చెందిన గొల్లపల్లి నరేష్ అనే సింగరేణి కార్మికుడు శుక్రవారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్ మస్టర్ పడ్డ కొద్ది సేపటికి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో తోటి కార్మికులు దిగ్భ్రాంతి కి లోనయ్యారు, హుటాహుటిన అతనిని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించే లోగానే మరణించాడు,కాగా గని వద్దకు అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతోనే కార్మికుడు మృతిచెందాడని తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు, మృతినికి సంవత్సరం క్రితమే వివాహం జరిగింది, విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కలచివేశాయి..

## గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



సుల్తానాబాద్, జనవరి 11(నినాదం న్యూస్): ఈనెల 12న గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ము గ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన సుల్తానాబాద్ లో మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ పరిసర ప్రాంత మ హిళలకు,బాలికలకు సంక్రాంతి పండుగను పుర స్కరించుకొని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుం ట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఈనెల 12న పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ముగ్గుల పోటీ లు నిర్వహించడం జరుగుతుంద ని,ముగ్గుల పోటీలో పాల్గొనడానికి ఆసక్తిగల మ హిళలు, బాలికలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన గల జిల్లా కేంద్ర గ్రంథా లయంలో పేర్లు నమోదుచేసుకోగలరనిఅన్నయ్య గౌడ్ తెలిపారు.

# యాసంగి పంటకు సాగునీరు అందించాలి

- పదేళ్లలో ఒక్క ఎకరం ఎండకుండా సాగునీరు ఇచ్చినం
- గుండారం రిజర్వాయర్‌లోకి ఇప్పటి వరకు నీళ్లు రాలే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జనవరి 10( నినాదం న్యూస్):** యాసంగి పండగ సాగునీరు అందించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్‌ను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండారం రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఎనిమది ఫీట్ల మేర మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. రిజర్వాయర్‌లో 12ఫీట్లు ఉండే కింది ప్రాంతాలకు నీళ్లు విడుదల చేయడంతో పాటు మత్స్యసంపదను కాపాడుకోవడం ఏండ్లుగా ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే జనవరి పదో తారీఖు వచ్చినా ఇప్పటి వరకు శ్రీరాంసాగర్ నీళ్లు రాలేదని, అసలునీళ్లు వస్తయా రావా అనే మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గత ఏడాది సైతం గుండారం రిజర్వాయర్ ద్వారా నీళ్లు వస్తాయనే నమ్మకంతో పంటలు సాగు చేస్తే నీళ్లు లేక పంటలన్నీ ఎండిపోయయని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సాగునీటి విషయంలో ఇప్పటి వరకు మంత్రి స్పందించలేదని, ఏమీ మాట్లాడటం లేదన్నారు. కనీసం కలెక్టర్ ద్వారానైనా ప్రకటన చేయించలేదన్నారు. రెండురోజుల క్రితం ఎస్సారె-స్పీఈఈ సాగునీటి విషయంపై మీటింగ్ పెట్టినట్లు పత్రికల్లో చూశానని, కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై ఈఈని కలిస్తే రెవెల్లి వరకు నీళ్లు వచ్చాయని, రేపు సాయంత్రం వరకు నీళ్లు వస్తాయని చెప్పినట్లు ఆయన తెలిపారు. కానీ కేవలం 400నీళ్లు వస్తే అవి ఇక్కడి వరకు అందవని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం శ్రీరాంసాగర్, ఎస్సారెస్పీల ద్వారా గుండారం రిజర్వాయర్‌లోకి నీటిని అందించి రెండు పంటలు సాగు చేసుకునే విధంగా నీళ్లు అందించామని తెలిపారు. ఈనాడు మంత్రి మాత్రం సాగునీటి విషయంలో మాట్లాడటం లేదని, మా మాటలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో 80శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఎస్సీ ఎస్టీ బీసీల ఆకలి తీర్చాలనే ఆలోచనతోనే ప్రజాజీవితంలోకి వచ్చామని, ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేసి దగ్గరయ్యమని, ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. మంత్రిగా ముఖ్యమంత్రితో పొగిడించుకుంటున్న మంత్రి ఇక్కడి రైతుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు, రైతులు ఓట్లు వేసి గెలిపిస్తేనే కదా ఈనాడు ముఖ్యమంత్రి పక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైన మంత్రి స్పందించి ఎంత ఆయకట్టుకు నీళ్లు ఇస్తరో...ఎక్కడి వరకు నీళ్లు ఇస్తరో మత్స్య సంపదను ఎలా కాపాడుతారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు రెండు పంటలు సాగు చేసుకునే విధంగా సాగునీరు అందించాలని అన్నారు. రైతులకు ఏదో మేలు చేశామని గొప్పలు చెప్పుకోకుండా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈసారి వానాకాలంలో సైతం పంట దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఫలితం కూడా లేదని, బోనస్ కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగునీటి విషయంపై వెంటనే స్పష్టత ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా గాయత్రి విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు




**పెద్దపల్లి,జనవరి 10(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం హై స్కూల్ విద్యార్థులు సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, రజనీ దేవి దంపతులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సూర్య భగవానుడు రాశి మారడాన్ని సంక్రమణం అంటారు. కానీ ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు సంచరించేటప్పుడు పెద్ద పండుగను జరుపుకుంటారని,అదే సంక్రాంతి పండుగ అని విద్యార్థులకు వివరించారు. సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుందని,నూతన ధాన్యంతో రైతులంతా సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశువులను కూడా పూజిస్తుంటారు. మహిళలు రంగవల్లికలు మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు పండగలు,వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను,దానిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ఈ రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు తెలిపారు. భోగి పండగ, సంక్రాంతి, కనుమ పండగల విశిష్టతను చక్కగా వివరించి,అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీలు వేసిన రంగవల్లులు చూపరులను ఆకర్షించాయి. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించగా అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా ఏర్పాటు చేసిన భోగి మంటల చుట్టూ విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయినీల బృందం పాటలకు అనుగుణంగా నృత్యం చేయడం అందరినీ ఆకర్షించింది. విద్యార్థినీ విద్యార్థులంతా సంప్రదాయ వేషధారణలో విచ్చేసి కార్యక్రమాన్ని ఆనందమయం చేశారు. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ కూడా పిల్లలతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు డిసిగ్నేషన్ పోస్టుల కేటాయింపు



8ఇంక్లైన్ కాలనీ, జనవరి 10, నినాదం న్యూస్. ఆర్జీ 2 ఏరియా లోని జీఎం ఆఫీస్, ఓసీపీ3 స్టోర్స్,సీ హెచ్ పీ మేనేజర్ కార్యాలయం మరియు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు/జనరల్ మజ్దూర్ లకు సర్ఫేస్.లో గల 16 డిసిగ్నేషన్ లనో మహిళా.ఉగ్యోగాలకు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు కమిటీ కన్వీనర్/ఎస్ ఓ టు జీఎం ఎం.రాముడు ఆధ్వర్యంలో ఆర్జీ 2 ఏరియా లో ఉన్న ాళీలనరుసరించి సీనియారిటీ పద్ధతిలో మహిళా ఉద్యోగులకు డిసిగ్నేషన్ పోస్టులను కేటాయించారు, ఈ పోస్టుల కేటాయింపుకు 40 మంది మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. మహిళా బదిలీ వర్కర్లు మరియు జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న ఉగ్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణను అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని, చేస్తున్న పనిలో నైపుణ్యతను పెంచుకుంటూ నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కమిటీ కన్వీనర్/ఎస్ ఓ టు జీఎం ఎం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీజీఎం ఐఈ మురళీకృష్ణ,డీజీఎం (పర్సనల్)%ఙ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరిండెంట్ డా.మహిపాల్, సంక్షేమాధికారులు రాజు, అజీజ్ మరియు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులను కలిసిన మనాలి



**గోదావరిఖని జనవరి 10 (నినాదం న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం మొదలైన సందర్భంగా ముదిరాజ్ కుల బంధువులకి శుభాకాంక్షలు తెలిపిన, రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్. అనంతరం వారితో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజల మద్దతు తో గెలిసిన రోజు నుండి ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కష్టపడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారని చెప్పడం జరిగింది. అలాగే ఈ ప్రాంతం లో ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని అన్నారు.

## కాసేపట్లో ఇంటికి.... అంతలోనే మృత్యు ఒడికి...!

- సుల్తానాబాద్ మండలంలో ఘోర ప్రమాదం
- బస్సు కోసం వేచి చూస్తున్నా మహిళపై అతివేగంగా దూసుకు వచ్చిన లారీ
- అక్కడికక్కడే మృతి చెందిన మహిళ, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు





**సుల్తానాబాద్,జనవరి 10 (నినాదం న్యూస్):** కూలి పని కోసం వెళ్లి, పని పూర్తి చేసుకొని కాసేప ట్లో ఇంటికి చేరనున్న మహిళ అంతలోనే మృత్యు ఒడికి చేరుకున్న ఘటన సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ ఎక్స్ రోడ్ సుగ్లాంపల్లి సబ్ స్టేషన్ వద్ద చోటు చేసు కుంది. ఎస్సై శ్రావణ్ కుమార్, కు టుంబ సభ్యుల వివరాల ప్రకారం సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామానికి చెందిన కల్వల ఈశ్వరమ్మ (56) తన కుటుంబ సభ్యులతో కలిసి కూలి పని కోసం వెళ్లి,తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమం లో సుగ్లాంపల్లి సబ్ స్టేషన్ వద్ద బస్సు కొరకు వేచి చూస్తుండగా కరీంనగర్ నుండి గోదావరిఖనికి ఎ రువుల లోడుతో వెళ్తున్న లారీకి సుగ్లాంపల్లి సబ్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం అడ్డు రావడంతో లా రీ అదుపుతప్పి బోల్తా పడడంతో దూసుకు వచ్చి మహిళను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెం దింది. నారాయణపూర్, మియా పూర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడే ఉండడంతో వారికి తీవ్ర గాయాలు కావడం తో, హుటాహుటిన సుల్తానా బాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వై ద్యం కోసం 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ సు బ్బా రెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో ఘటనస్థలానికి చేరుకొనిఎక్స్ కావేటర్ సహాయం తో లారీని తీసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచా రం తెలిసిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ఘటన స్థ లానికి చేరుకొని, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘోర రోడ్డుప్రమాదం

**-ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**



**పెద్దపల్లి రూరల్ 10(నినాదం)** పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బోలోర వాహనం ద్విచక్ర వాహనం ఢీ కొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయలు అయ్యాయి. తీవ్ర గాయలు ఐన వ్యక్తి ని పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సివుంది.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మంథని టౌన్ జనవరి 10 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోనిప్రభుత్వ,ప్రవేయిట్ పాఠశాలతో పాటు కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. అదే విధంగా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు కృష్ణవేణి, శిశుమందిర్, కాకతీయ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విద్యార్థులు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి గోబ్బమ్మలు పెట్టి మనసంస్కృతి ,సాంప్రదాయాలనుతెలిపేలా విద్యార్థినీలు రకరకాల రంగులతో వేసిన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకర్షింప చేశాయి. అంగన్వాడీ పిల్లలకు భోగి పళ్లు పోశారు. భోగి మంటలు వేసి,గాలిపటాలు ఎగురవేశారు. పిల్లలకు భారతీయ సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానంచేశారు. ఈకార్యక్రమంలో,కళాశాలప్రిన్సిపాల్, ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ,అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## సిఇఐఆర్ పోర్టల్‌తో మొబైల్‌లు తిరిగి పొందవచ్చు




**మంథని జనవరి 10 (నినాదం న్యూస్):** ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పొందవచ్చని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూషణవేణ దేవేందర్ గౌడ్ ఇటీవల ఫోన్ పోగొట్టు కోవడం తో ఈ పోర్టల్ ద్వారా గుర్తించి అందజేసినట్టు తెలిపారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వివరాలను సీఈఐఆర్ ఫోర్టల్ లో నమోదు చేసి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరివైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందించాలని ఎస్ఐ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- విద్యుత్ ఏఈ సంతోష్ రెడ్డి**



మంథని జనవరి 10 (నినాదం న్యూస్): ముత్తారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్,ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ సంతోష్ రెడ్డి తెలిపారు. ముత్తారం, ఖమ్మంపల్లి రైతులు, వ్యాపారులకు వినియోగదారులకు కరెంటు సరఫరా నిలిపివేయ బడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# యాపలభాయి తండాకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**చింతపల్లి, జనవరి10 (నినాదం న్యూస్) :** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో చందంపేట మండలం యాపలబాయి తండా గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన యాపలబాయి తండాకు అడిగిన వెంటనే బస్సు ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. మెరుగైన సేవలు అందించాలని కోరారు. డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ మాట్లాడుతూ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం ఉంటుందని, దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ యాపలబాయి తండాకు ఉదయం 9.00 గంటలకు, సాయంత్రం 6.00 గంటలకు దేవరకొండ నుంచి చిత్రియాల, రేకులగడ్డ, తదితర గ్రామాల మీదుగా నడుస్తుందని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కున అందజేసిన బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి





**హైదరాబాద్, జనవరి9 (నినాదం న్యూస్) :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) బీజేపీ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. రామంతపూర్ వెంకట సాయినగర్ (సాయి కృష్ణానగర్), చెందిన మధ్య బోయిన జ్యోతి భర్త శివ'కు,42,000 బాలకృష్ణ నగర్‌కు చెందిన మానస తండ్రికి, 29,000 /- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి గారు అందజేశారు. ఈ సందర్భంగా ఏ వి ఎన్ రెడ్డి గారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఏ విజయేందర్ రెడ్డి, మధ్య బోయిన ఐలేష్ యాదవ్, రమేష్, రాజు, మధ్య బోయిన శివ యాదవ్, ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, అశోక్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 8కోట్ల48లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **అనంతగిరి మండలాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతా**
- **మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తున్నాం**
- **కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ/అనంతగిరి, జనవరి 10(నినాదం న్యూస్) :** అనంతగిరి మండలాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం శుక్రవారం అనంతగిరి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతగిరి మండల వ్యాప్తంగా 8 కోట్ల 48 లక్ష రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులనుండి మంజూరైన 35 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనాలకు, అంతర్గత సిసి రోడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గొండ్రియాల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవనం, శాంతినగర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 12 లక్షలతో అంగన్వాడి భవనం శంకుస్థాపన, పాలారం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 32 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం అంగన వాడి భవనాలు, అదే గ్రామంలో సిఆర్ఆర్ నిధుల నుండి కోటి 70 లక్షలతో పాలవరం నుండి కిష్టాపురం వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, అదే గ్రామంలో ఎంఆర్ఆర్ నిధుల నుండి కోటి 62 లక్ష రూపాయలతో పాలవరం నుండి వయా రంగయ్య గూడం మీదుగా సిఎడి రోడ్డు వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, అనంతరం పాలవరం తండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 32 లక్షలతో గ్రామపంచాయతీ భవనం అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేశారు. వసంతాపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 22 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. శుక్రవారం రోజు... వాయిల సింగారం గ్రామంలో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధుల నుండి మంజూరైన 32 లక్ష రూపాయలతో అంగనవాడి, నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అమీనాబాద్ గ్రామంలో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధుల నుండి మంజూరైన 12 లక్షల రూపాయలతో అంగనవాడి భవనం ,అనంతగిరి మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 12 లక్షల రూపాయలతో అంగనవాడి భవనం, ఎంఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన కోటి 55 లక్షల రూపాయలతో అనంతగిరి పిడబ్ల్యు డి రోడ్డు నుండి కిష్టాపురం వయా మొగలాయకోట వరకు బీటీ రోడ్డు నిర్మాణం, బొజ్జగూడెం తండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 12 లక్షల రూపాయలతో అంగనవాడి నూతన భవనం, ఎంఆర్ఆర్ నిధులనుండి మంజూరైన కోటి 42 లక్ష రూపాయలతో ఖానాపురం నుండి గోల్ తండా వయా వెంకట్రాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపే ప్రభుత్వం అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోరే ప్రభుత్వం కాబట్టే కోట్ల రూపాయలతో ప్రతి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంబంధిత ప్రజాప్రతినిధులు అడిగిన వెంటనే పనులు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.,కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో షేక్ సుష్మ,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్,కొండపల్లి వాసు,బుర్ర పుల్లారెడ్డి,గునుకుల గోపాల్ రెడ్డి,దేగ కొండయ్య, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య, కిరణ్ రెడ్డి, ఉయ్యాల వీరయ్య గౌడ్, గాదె రామారావు, ఆయా గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ శాఖల అధికారులు ,పంచాయతీ కార్యదర్శుల, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

- **నూతన పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం**



**చౌటుప్పల్, జనవరి10 (నినాదం న్యూస్) :** పట్టణంలోని వలిగొండ రోడ్డులో కొలువైన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నికి వచ్చిన సందర్భంగా పూర్ణ కుంభంతో మంగళ వాయిద్యాలతో వేద పండితులతో ఘన స్వాగతం పలకడం జరిగింది.తదంతరం శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో వైకుంఠవైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నూతన కమిటీ అధ్యక్షుడుగా నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, సంస్కృతిక కార్యదర్శి ఎలకరాజు మల్లేష్, ఉపాధ్యక్షుడు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉదరి శ్యామ్, ఉష్కావుల శ్రీనివాస్, కోశాధికారిగా కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తూర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తూర్పునూరు నరసింహ, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శి గట్టు పవన్, అనంతుల నరసింహ, నకరకంటి శ్రీశైలం, శివగోని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటా చలపతి, దాచేపల్లి రాజు, ధర్మకర్త మండలి బత్తుల శ్రీశైలం, బోయ రామచంద్రం, బడుగు మాణిక్యం, పాలడుగు వెంకన్న, గుజ్జల సురేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ పాలకవర్గాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రమాణ స్వీకరం చేయడం జరిగింది. తనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ నాయకులు, పంతులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద స్థలిని పరిశీలించిన పవన్ కళ్యాణ్




ఇటీవలే రాజమండ్రిలో రాంచరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో రోఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం జరిగిన కాకినాడ-రాజమండ్రి మధ్య ఎడిబి రోడ్డు ప్రమాద స్థలిని జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిశీలించారు. రాజమండ్రి నుంచి రంగంపేట ఏడీబీ రోడ్డు మీదుగా పిఠాపురం వెళ్తున్న పవన్ కళ్యాణ్ ప్రమాద స్థలం దగ్గర అధికారులతో కలిసి ఆగారు. రోడ్డు మరమ్మతు పనుల గురించి ఆరా తీశారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా హాజరైన విషయం తెలిసిందే. ఈవెంట్ అనంతరం తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) మృతి చెందగా.. వారికి జనసేన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని కూడా ప్రకటించారు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా మృతుల కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

## గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై హైకోర్టు అసంతృప్తి




గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.

## డిటెక్టివ్‌గా మమ్ముట్టి




మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు. తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.

## బాలకృష్ణతో నటించడం అదృష్టం : ప్రగ్య జైస్వాల్



'ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

## మరోసారి ప్రేక్షకుల ముందుకు ఆదిత్య ఓం



లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పొరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బాలయ్యకు తగ్గని క్రేజ్



గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డాకు మహారాజ్ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. విడుదలకు ఇంకా రెండు రోజులే ఉండటంతో టికెట్ బుకింగ్ అప్‌డేట్ వచ్చేసింది. డాకు మహారాజ్ టికెట్ బుకింగ్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో టికెట్ బుకింగ్స్ ఇవాళ మొదలయ్యాయి. పరిమిత షోలతో బుకింగ్స్ మొదలైన గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ అయ్యాయి. బాలకృష్ణ సినిమాకు క్రేజ్ ఎలా ఉందో ఈ వార్త మరోసారి చెప్పేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైస్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## బీచ్‌లో ఛిల్ అయిన.. అలియాభట్



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా.. ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741